కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శనివారం 16 డిసెంబర్ 2023 16 పేజీలు

## మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి




2లో...

## పంజా విసురుతున్న చలి



**చలి తీవ్రతతో తగ్గిన గృహ విద్యుత్ వినియోగం**

**వేకువజామున చలిమంటలు**

**స్వెట్టర్లు, మంకీ క్యాపులకు పెరిగిన డిమాండ్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. చలి పంజా విసురుతుండడంతో జన జీవనానికి ఇబ్బందిగా మారింది. సాయంత్రం ఐదు గంటలవగానే చలి ప్రారంభమవుతుంది. రాత్రి వేళల్లో చలి తీవ్రమవుతుండడంతో జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణం కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. చలికి తోడు మంచు కురుస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. చలి తీవ్రతతో జనం జలుబు, జ్వరాల బారీన పడుతున్నారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు, ఎసిలు, ఫ్రిజ్‌లు, ఎయిర్ కూలర్లు వాడడం లేదు. దీంతో విద్యుత్ వినియోగం తగ్గింది. ప్రతి ఒక్కరు మూలనున్న స్వెట్టర్లను బయటకు తీశారు.





2లో..

## సింగరేణిలో గెలుపెవరిది?

**ఎవరి లెక్కలు వారివే**

**రంగంలో ఐదు జాతీయ సంఘాలు, టిబిజికెఎస్‌తోపాటు విప్లవ కార్మిక సంఘాలు**

**39వేల 749 ఓట్లు**

**కీలకం కానున్న యువ కార్మికుల ఓట్లు**

**మారిన రాజకీయాలతో రసవత్తరం కానున్న ఎన్నికలు**



2లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ సంస్థలో 27న జరుగనున్న ఎన్నికలు రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఎన్నికలు రసవత్తరంగా జరుగనున్నాయి. సింగరేణి సంస్థ విస్తరించున్న ఆరు జిల్లాల్లోని 11 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 10 నియోజక వర్గాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, మరొక నియోజక వర్గాన్ని కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షం విజయం సాధించగా, ఇప్పటి వరకు 9 సంవత్సరాలుగా కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క స్థానంలో కూడా విజయం సాధించకపోవడం గమనార్హం.

## మధ్యాహ్న భోజనం వికటించి 15 మంది విద్యార్థులకు అస్వస్థత




2లో..

తిమ్మాపూర్,ప్రభాత వార్త: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 15 విద్యార్దులు అస్వస్థతకు గురైయ్యారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తూలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనం తిని సుమారు 15 మంది విద్యార్దులు అస్వస్థత పాలయ్యారు.

## వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లాలో 16 నుండి జనవరి 26 వరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను మరింతగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమమును సమగ్రమైన ప్రణాళికతో, సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 16 నుండి 26 జనవరి వరకు చేపట్టనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమం సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె అధికారులకు నిర్వహణపై దిశా నిర్ధేశం చేశారు.

2లో..



# సింగరేణిలో గెలుపెవరిది

మొదటి పేజీ తరువాయి..

సింగరేణిలో 11 డివిజన్లు ఉండగా గతంలో జరిగిన 2017 అక్టోబర్‌లో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో 10 డివిజన్లతోపాటు కంపెనీ ఓవరాల్ గుర్తింపు సంఘంగా బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంస్థ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నిలిచింది. ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల వల్ల ఆ స్థానానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐఎన్‌టియుసి, టిబిజికెఎస్‌కు గట్టి పోటీ ఇచ్చి ప్రతి సవాలుగా సింగరేణిలో ఐఎన్‌టియుసి జెండా ఎగురవేయాలని ఐఎన్‌టియుసి నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు గుర్తింపు సంఘంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ టిబిజికెఎస్ నాయకుడు రాష్ట్ర పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపి ఎన్నికలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో సమాలోచనలు చేయాలని టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితతో జరిపిన చర్చలు ఇప్పటి వరకు తుది దశకు చేరలేదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఒక వైపు సింగరేణిలోని 11డివిజన్లలో జాతీయ కార్మిక సంఘాలైన ఐఎన్‌టియుసి, ఎఐటియుసి, హెచ్ఎంఎస్, బిఎంఎస్, సిఐటియు, సంఘాల ప్రతినిధులతోపాటు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు కూడా రంగంలోకి దిగి గ్రూప్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ముందంజలో ఉండగా, నిన్నటి వరకు హంగామా చేసిన టిబిజికెఎస్ ఇంకా ప్రచారానికి పూనుకోనట్లు కనిపిసు_ుంది. ఐఎన్‌టియుసి నాయకుడు బి.జనక్ ప్రసాద్, ఎఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య ఇప్పటికే రామగుండం, బెల్లంపల్లి, కొత్తగూడెం ఏరియాల్లో రీజనల్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి, జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించి ప్రచారంలో ముందంజలో ఉన్నారు. టిబిజికెఎస్ ఇంకా హైదరాబాద్‌లో సన్నాహాల కార్యక్రమాన్ని ముగించినట్లు కనిపిస్తుంది. హెచ్ఎంఎస్ కొత్తగూడెం రీజియన్‌లో ప్రచారాన్ని ముగించినట్లు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. కాగా సిఐటియు అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి, బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య రామగుండం రీజియన్‌లో విస్తృతంగా అన్ని గనులపై ఇప్పటికే గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. మొత్తం మీద సింగరేణిలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సింగరేణి సంస్థలో 1998 సంవత్సరంలో అప్పటి సిఅండ్ఎండి ఎపివిఎన్ శర్మ మొదటిసారిగా కార్మిక సంఘాలకు గుర్తింపు సంఘం ఎన్నికలకు శ్రీకారం చుట్టారు. తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో 96,975 మంది కార్మిక ఓటర్లు ఉండగా, ఎఐటియుసి 31,938 ఓట్లు సాధించింది గుర్తింపు సంఘంగా గెలిచింది. మొదటి రెండు పర్యాయాలు రెండు సంవత్సరాల కాలపరిమితి మాత్రమే ఉండేది. అనంతరం 2001 సంవత్సరంలో 85,092 మంది కార్మిక ఓటర్లు ఉండగా, రెండవ సారి ఎఐటియుసి 21,599 ఓట్లతో విజయం సాధించింది. ఆ తరువాత 2003లో జరిగిన ఎన్నికల్లో 76,517 మంది కార్మిక ఓటర్లు ఉండగా, ఐఎన్‌టియుసి 30,291 ఓట్లతో గుర్తింపు సాధించింది. అయితే అప్పుడు ఆ కాలపరిమితిని నాలుగు సంవత్సరాలకు పెంచారు. ఆ తరువాత నాలుగు సంవత్సరాల కాలపరిమతితో 2007లో జరిగిన ఎన్నికల్లో 70,942 మంది కార్మిక ఓటర్లు ఉండగా, తిరిగి ఎఐటియుసి 30,385 ఓట్లతో విజయం సాధించింది. తరువాత 2012లో 60,247 మంది కార్మిక ఓటర్లు ఉండగా, టిబిజికెఎస్ 23,311 ఓట్లతో గుర్తింపు సంఘంగా గెలిచింది. ఆ తరువాత 2017లో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో 49,874 మంది కార్మిక ఓటర్లు ఉండగా, టిబిజికెఎస్ 23,845 ఓట్లతో మరోసారి విజయం సాధించింది. అప్పటి నుంచి గడిచిన ఏడు సంవత్సరాలుగా సింగరేణిలో ఎన్నికలు జరగలేదు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో 39,748 మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఇందులో దాదాపు 16వేల మంది యువ కార్మికులు ఉన్నారు. గడిచిన 8 సంవత్సరాల కాలంలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ పథకం ద్వారా కార్మికుల స్థానంలో వారసత్వ ఉద్యోగాల పేరుతో దాదాపు 16వేల మంది కార్మికులు ఉండగా అందులో మహిళలకు కూడా ఉద్యోగ హక్కు సాధించడంతో దాదాపు వెయ్యి మంది మహిళా కార్మిక ఓటర్లు కూడా ఉన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో యువ కార్మికుల ఓట్లే కీలకం కానున్నాయి. ఇది ఇలా ఉండగా, గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రిగా కెసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగినట్లు జాతీయ కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. సింగరేణి కాలరీస్ సంస్థను కాపాడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక చర్యలు చేపట్టారని టిబిజికెఎస్ కార్మిక సంఘం వాదిస్తుంది. కెసిఆర్ సరళీకృత విధానాలతో సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం వల్లనే సింగరేణి సంస్థలో కోల్ ఇండియా లాంటి సంస్థలో లేని సౌకర్యాలు అనేక ఆర్థిక ప్రయోజనాలు సమకూర్చే ఒప ్పందాలు సింగరేణి కార్మికులు అనుభవిస్తున్నారని టిబిజికెఎస్ నాయకులు వాదిస్తున్నారు. కాగా వేజ్‌బోర్డు ఒప్పందాల ప్రకారమే ముఖ్యమైన ఒప్పందాలు అమలులోకి వస్తున్నాయని, ఈ వేజ్‌బోర్డు ఒప్పందాల్లో ఐదు జాతీయ సంఘాలు ఐఎన్‌టియుసి, ఎఐటియుసి, హెచ్ఎంఎస్, బిఎంఎస్, సిఐటియు లాంటి జాతీయ సంఘాలకే ప్రాతినిధ్యం కలిగి ఉంటారని, జాతీయ కార్మిక సంఘాల నాయకులే జెబిసిసిఐలో కార్మికుల పరిస్థితులపై చర్చించి వేతనాలను రూపొందిస్తారని, పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం కార్మికులందరికీ ప్రయోజనం కలిగే విధంగా పలు ఒప్పందాలు జాతీయ కార్మిక సంఘాలు చేయగలమని ప్రతివాదిస్తున్నాయి. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల ప్రభావం ఈ ఎన్నికలపై ఎలా ఉంటుందని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో సింగరేణి బొగ్గు గనుల్లో మెజారిటీ యూనియన్‌గా టిబిజికెఎస్ నిలువగా, జాతీయ సంఘాల ప్రాతినిధ్యం అతంత మాత్రంగానే ఉందని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దరిమిలా ఐఎన్‌టియుసి అధికారాన్ని వినియోగించుకుంటుందని, కోదండ రాంలాంటి తెలంగాణ ఉద్యమ నాయకుడు, జెఏసి కన్వీనర్ సింగరేణి ప్రాంతంలో పర్యటించి సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు భూపాలపల్లి ఏరియాలోని వివిధ గనుల్లో కోదండ రాం సభలు నిర్వహించారు. రానున్న కాలంలో సింగరేణి వ్యాప్తంగా కోదండ రాం ప్రసంగాలు కూడా కార్మికులను ప్రభావం చేస్తాయని కార్మికులు భావిస్తున్నారు. కాగా సింగరేణిలో పాతుకుపోయిన ఎఐటియుసి లాంటి కార్మిక సంఘం ఇప్పుడు బలపడుతుందన్న వాదనలు కూడా వస్తున్నాయి. మొత్తం మీద రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులు సింగరేణి ఎన్నికలను ప్రభావితం చేస్తాయని పరిశీలకులు అత్యంత ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

# మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో శుక్రవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా/స్వశక్తి సంఘాల రుణ మేళా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ శాఖల తరపున మహిళా సంఘాలకు 15 కోట్ల రూపాయల రుణాలను మంజూరుచేయడం సంతోషమని,మహిళలు తమ కాళ్లమీద తాము నిలబడుతూ ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా అనేక పథకాలు,రుణాలు అందిస్తున్నామని,వాటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా వృద్ధి సాధించాలని ఇందుకోసం తమకు నచ్చిన రంగంలో,అనుభవం ఉన్న రంగాల్లో బ్యాంకులు అందించే రుణ సదుపాయాలను పొంది యూనిట్లు ప్రారంభించి ఇతరులు అభినందించేలా స్ఫూర్తిని పొందేలా కార్యచరణ రూపొందించు కోవడమే కాకుండా తగిన కృషి చేయాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ డిప్యూటీ రీజనల్ హెడ్ శివ కోటయ్య మాట్లాడుతూ




యూనియన్ బ్యాంక్ ద్వారా మహిళలకు తాము అందించే వివిధ పథకాల గురించి వివరించడమే కాకుండా వ్యాపార,వాణిజ్య సంస్థలకు ఏర్పాటు చేయాలనుకునే మహిళలకు త్వరితగతిన రుణాలు అందిస్తామని మరింత ఎక్కువమంది ముందుకు రావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట్‌రెడ్డి,సెర్ప్ డిపిఎం మాణిక్ రెడ్డి,మెప్మా ఏఓ శ్రీనివాస్,యూబిఐ చీఫ్ మేనేజర్ సరళ్‌గుప్తా,వివిధ శాఖల మేనేజర్లు,సెర్ప్,మెప్మా సిబ్బంది వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన మహిళా సంఘాల ప్రతినిధులు,సభ్యులు పాల్గొన్నారు.

# పంజా విసురుతున్న చలి

మొదటి పేజీ తరువాయి..

మంకీ క్యాపులు, స్వెట్టర్లు లేనిది బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మార్కెట్‌లో స్వెట్టర్లకు డిమాండ్ పెరిగింది. బ్లాంకెట్స్ కూడా విపరీతంగా జనం కొనుగోలు చేస్తున్నారు. వేకువజామున చలి మంటలు వేసుకుంటున్నారు. డిసెంబర్ మాసంలోనే చలి తీవ్రంగా ఉండడంతో జనవరిలో మరింత పెరగనుందని జనం ఆందోళన చెందుతున్నారు. కూల్ వాటర్ తాగడం తగ్గించారు. లేని పక్షంలో జలుబు చేసి ఇబ్బందులు పాలు కాక తప్పదు. వాటర్ హీటర్లకు డిమాండ్ పెరిగింది. ప్రతి ఒక్కరు రెండు పూటలా వేడి నీళ్లతోనే స్నానం చేస్తున్నారు. దీంతో కొంత మేరకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. చన్నీళ్లతో స్నానం చేయాలంటే జలుబు, జ్వరాల బారిన పడుతున్న నేపథ్యంలో వేడి నీళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రంగానే ఉంటుంది. తిరిగి సాయంత్రం ఐదు అవగానే చలి పెరుగుతుండడంతో చలి బారిన పడకుండా జనం చర్యలు తీసుకుంటున్నారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారు చలిని తట్టుకోలేక పోతున్నారు. డాబా ఇళ్లల్లో ఉంటున్న వారు మాత్రం కొంత మేరకు చలి నుండి ఉపశమనం పొందుతున్నారు. వేకువజామున కూడా ప్రయాణాలు చేయలేని పరిస్థితి నెలకొంది. మంచు కురుస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కనిపించడం లేదు. మున్ముందు మంచు మరింత కురిసే అవకాశం లేకపోలేదు. కార్తీక మాసంలో వేకువజామున చల్లటి నీళ్లతో తలంటుస్నానాలు చేసేందుకు జనం ఇబ్బంది పడ్డారు. చలి నీళ్లతో స్నానం చేస్తే పుణ్యఫలితాలు కలుగుతాయని ఆశించిన భక్తులకు చలి తీవ్రత అడ్డంకిగా మారింది. అయినప్పటికీ భక్తులు మాత్రం చన్నీళ్లతో స్నానం చేసేందుకే కొంత శాతం మేరకు మొగ్గు చూపారు. మంగళవారంతో కార్తీక మాసం ముగిసింది. దీంతో చన్నీళ్లతో స్నానం చేసే ఇబ్బంది తొలగింది. రాత్రి వేళల్లో రెండు, మూడు దుప్పట్లు కప్పుకుంటే తప్ప చలిని తట్టుకునే పరిస్థితి లేదు. ముఖ్యంగా వృద్దులు తీవ్ర చలికి తట్టుకోలేక పోతున్నారు. వాతావరణంలో మార్పు ఫలితంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి తీవ్రమవుతుంది. ఏది ఏమైనప్పటికీ జనవరి మాసంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశ ం లేకపోలేదు.

## మధ్యాహ్న భోజనం వికటించి

# 15 మంది విద్యార్థులకు అస్వస్థత




మొదటి పేజీ తరువాయి...

వాంతులు, విరోచనాలు చేసుకున్నారు. సమాచారం అందుకున్న అందుకున్న వైద్య సిబ్బంది అక్కడకు చేరుకొని విద్యార్థులకు వైద్యపరీక్షలు జరిపి చికిత్స అందజేశారు. మధ్యాహ్న భోజనంలో బెండకాయ పులుసు తినటం వలన విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం లేదని వారు నిర్ధారించారు.

## వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాలకు సామాజిక భద్రత, ఆయుష్మాన్ భారత్, సాధికారతపై మహిళలకు భరోసా, ఆత్మనిర్భర్ భారత్, సాధికారతపై మహిళలకు భరోసా, ఆత్మ నిర్భర్ భారత్, పిఎం జన్ దన్, మొదలగు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, మరింత చేరువ చేయడంలో భాగంగా చేపట్టిన హమారా సంకల్ప్ వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా జిల్లాకు 4 ప్రచార వాహనాలను చేరుకున్నాయని, ఈ నాలుగు వాహనాలు డిసెంబర్ 16 నుండి 2024 జనవరి 26 వరకు ప్రతిరోజు జిల్లాలోని 4 మండలాలో ప్రతి మండలంలో 2 గ్రామాల చొప్పున ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎంపీడీఓలు, ఎంపీఓలు వ్రాతపూర్వకంగా రూపొందించి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు, ఎంపీపీ జడ్పిటిసి, ఎంపీటీసీ వార్డు సభ్యులకు, మండలం పరిధిలోని ప్రజాప్రతినిధులకు లిఖితపూర్వకంగా తెలుపాలని సూచించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలలో ఆయా శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాలను గురించి తెలియజేయాలని అన్నారు. గ్రామాలలో విధులను సక్రమంగా నిర్వహించి అద్భుత ప్రగతి కనబరిచిన క్షేత్రస్థాయి సిబ్బందిని గుర్తించి వారిని సన్మానించాలని తెలిపారు. వాహనం గ్రామానికి చేరుకుని తిరిగి వెళ్లే వరకు పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించేలా ఆదేశాలను జారి చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీలత, ఎల్‌డిఎం ఆంజనేయులు, ఎస్బిఎం కిషన్ స్వామి, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిసిఓ రామానుజాచారి, స్పోర్ట్స్ అధికారి రాజవీర్, నెహ్రూ యువ కేంద్రం కో ఆర్డినేటర్ రాంబాబు, ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, సీఈఓ జెడ్పి రమేష్, జెడ్పి హార్టికల్చర్ శ్రీనివాస్, ఈ డీస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్ఐఓ శివ రాములు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఇతర అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



# భార్య హత్య కేసులో భర్త, మామలకు 10 సంవత్సరాల జైలు శిక్ష

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

భార్య హత్య కేసులో భర్త, మామలకు 10 సంవత్సరాల జైలు శిక్ష పడిందని తంగళ్లపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను ఆయన ఒక ప్రకటనలో వివరించారు. కరీంనగర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నగునూరి మౌనికకు తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన నిమ్మ రాజేందర్‌తో 2015లో వివాహం జరిగింది. వివాహ సమయంలో రెండు తులాల బంగారం, 20తులాల వెండి, 50వేల రూపాయలతోపాటు ఇతర లాంఛనాలు వరకట్నం ఇచ్చారు. వివాహం అయిన కొద్ది రోజుల వరకు మౌనిక రాజేందర్‌లు ఇద్దరు సంసారం సాఫీగా కొనసాగంది. అయితే మౌనికకు ముందుగానే వేరే వ్యక్తితో పెళ్లి జరిగి విడాకులు కూడా అయ్యాయని, ఈ విషయం చెప్పకుండా తనను మళ్లీ పెళ్లి చేసుకుందన్న విషయం తెలుసుకున్న రాజేందర్ అతని తండ్రి అయిన భూమయ్య ఇద్దరు కలిసి మౌనికను వేధించడం మొదలు పెట్టారు. మౌనికకు సరైన తిండి పెట్టకుండా, చుట్టూ పక్కల వారితో మాట్లాడనివ్వకుండా చేసేవారు. వారు ఎటైనా బయటకు వెళ్తే ఆమెను ఇంట్లోనే ఉంచి బయట తాళం వేసుకొని వెళ్లేవారు. ఆమెకి ఆరోగ్యం బాగా లేకుంటే కనీసం ఆసుపత్రికి తీసుకు వెళ్లే వారు కూడా కాదు. సరైన తిండి లేక మౌనిక ఆరోగ్యం పూర్తిగా చెడిపోయిన తరువాత మే 20, 2018న అంబులెన్స్‌లో సిరిసిల్ల ప్రభుత్వ తీసుపత్రికి తీసుకొని వెళ్లగా, ఆ తరువాత రోజు ఆమె మరణించింది. ఈ ఘటనపై మృతురాలి చిన్నమ్మ మాసపత్రి లక్ష్మి ఫిర్యాదు మేరకు తంగళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితులను అరెస్ట్ చేశారు. అప్పటి సిరిసిల్ల రూరల్ సిఐ అనిల్‌కుమార్ ఈ కేసును దర్యాప్తు చేసి ఛార్జీ షీట్ వేసి, కోర్టులో దాఖలు చేశారు. అయితే ఈ కేసు సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ నవీన్, సిఎంఎస్ కానిస్టేబుల్ నరేందర్‌లు 17 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగ రావు ఈ కేసును వాధించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత నిందితులిద్దరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు 5వేల రూపాయల జరిమానా విధించారని తంగళ్లపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు ఈ ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన తంగళ్లపల్లి కోర్టు కానిస్టేబుల్ నవీన్‌ను తంగళ్లపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కు అండగా ఉండాలి

**-భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అద్యకులు చిలువేరు స్వామి**

రామగిరి-ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐటీ శాఖ మరియు అసెంబ్లీ వ్యవహారాల మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అద్యకులు చిలువేరు స్వామి శుభాకాంక్షలు తెలిపారు.స్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు జిల్లాకు ఒక కార్మిక భవనం కట్టిస్తామని,కార్మికులకు బైకులు పంపిణీ చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు అసెంబ్లీ సమావేశాలలో కార్మిక మంత్రి నిండు సభలో హామి ఇచ్చి ఆ హామీని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కార్మికుల పక్షాన నిలబడి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు.తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా ప్రత్యేకంగా హాస్పిటల్స్ మరియు స్కూలు,కళాశాలలు కట్టించి కార్మికులకు కార్పోరేట్ వైద్యం,కార్మికుల పిల్లలకు కార్పోరేట్ విద్య అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.55 సంవత్సరాలు దాటిన కార్మికునికి ఐదువేల పెన్షన్ అమలు చేయాలని కోరారు.రెక్కాడితే గాని డొక్కాడని నిర్మాణ కార్మికులు ఎందరో ఉన్నారని వారికి పూర్తిస్థాయిలో వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని,వెల్ఫేర్ బోర్డులో సభ్యత్వం పొందిన కార్మికులకు ప్రమాద బీమా ఆరు లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలని స్వామి ప్రభుత్వాన్ని కోరారు.

## ఛలో ఢిల్లీ మహాధర్నాను జయప్రదం చేయండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు వంగెపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టి ఛలో ఢిల్లీ మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ఆధ్యక్షులు కోంద్ర నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. మాదిగలు, మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాన్ని బుధవారం వారు ఆవిష్కరించి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవునూరు జగన్, ధర్మారం మండల అధ్యక్షులు శనిగరపు మల్లేశం మాదిగ, పోట్ల రాకేష్, సుదల్ల శంకర్ తదితరులున్నారు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ చరిత్ర విభాగం జిజ్ఞాస విజ్ఞాన విహారయాత్ర

ఎలిగేడు, ప్రభాతవార్త :



కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల-చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జిజ్ఞాస ప్రాజెక్టు : కరీంనగర్-ఏ క్రెడిల్ ఆఫ్ శాతవాహన అనే ప్రాజెక్టులో భాగంగా ధూళికట్ట బౌద్ధ స్థూపం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చరిత్ర విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.సుధాకర్ మన ప్రాచీన తెలుగు ప్రజల చరిత్ర ప్రారంభం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండే ప్రారంభమైందని,తెలుగు ప్రజలకి మొదటి పాలకులు శాతవాహనులని,శాతవాహనుల పరిపాలన కేంద్ర బిందువు కరీంనగర్ జిల్లా కోటిలింగాల అని,బౌద్ధ స్థూపం ధూళికట్ట క్రీస్తు పూర్వం 2200 సంవత్సరాల క్రితం నాటిదని పేర్కొంటూ విద్యార్థులకి బౌద్ధమత స్థూపము,ప్రకారాలు,ప్రాచిన అవశేషాలను గుర్తించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం టెక్నికల్ అసిస్టెంట్ రవితేజ,అధ్యాపకులు డా.ప్రవీణ,రామకిషన్,రాజేందర్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణ,అధ్యాపక బంధాన్ని,విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు.

## ఆది శ్రీనివాస్‌ను ప్రభుత్వ విప్‌గా నియమించడం అభినందనీయం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామస్వామి**

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ప్రభుత్వం ప్రభుత్వ విప్‌గా నియమించడం అభినందనీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి అన్నారు. శుక్రవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్‌గా నియమించడం అభినందనీయమని అన్నారు. ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆది శ్రీనివాస్‌ను ప్రభుత్వ విప్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల ప్రాంతానికి చెందిన బిసి నాయకుడికి ఉన్నత పదవీ ఇవ్వడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు.

# నేరాలు-దారుణాలు

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడు మృతి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



ద్విచక్ర వాహనం అదుపుతప్పి మరణించిన సంఘటన జరిగింది. పోలీసులు వివరాల ప్రకారం ప్రకారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బూసనవేని రోహిత్ తన స్నేహితుడు బట్టల మహేష్ యొక్క రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ పైన మరొక స్నేహితుడిని ఇప్పలపల్లి గ్రామం వద్ద దించి తిరిగి వస్తుండగా రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపాన అతివేగం ద్విచక్ర వాహనాన్ని నడపగ అదుపు తప్పి రోడ్ పక్కన గల రాళ్లపై పడిపోయినారు. దీంతో రోహిత్ తలకు రక్త గాయం అయ్యి అక్కడికక్కడే మృతి చెందగా, బట్టల మహేష్‌కు రక్త గాయాలు అయినయని రోహిత్ తండ్రి బూసనవేని లక్ష్మయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్సై తెలిపారు.

## మతిస్థిమితం లేక వ్యక్తి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

మండలంలోని ఎద్లాపూర్ గ్రామానికి చెందిన యాలాల గట్టయ్య గత సంవత్సరం నుండి మతి స్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నాడు.నాలుగు నెలల క్రితం నేను ఎప్పుడికైనా చచ్చిపోతాను అని అతని కుటుంబ సభ్యులతో చెప్పినాడు. గురువారం తెల్లవారుజామున ఇంట్లోని వారు అందరూ పడుకుని ఉన్న సమయంలో ఇంటి ముందు గల పందిరి వాసానికి ఉరివేసుకుని చనిపోయాడు అతని భార్య భార్య యాలాల మల్లమ్మ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీనివాస తెలిపారు.

## ఆది శ్రీనివాస్‌ను ప్రభుత్వ విప్‌గా నియమించడం పట్ల హర్షం

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విప్‌గా నియమించడం పట్ల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ముస్కు పద్మ మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్‌గా నియమించడం అభినందనీయమని అన్నారు. ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆది శ్రీనివాస్‌ను విప్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ జాతీయ అర్హత పరీక్ష ఫలితాలలో అధ్యాపకుడి ప్రతిభ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ జాతీయ అర్హత పరీక్ష (అసిస్టెంట్ ప్రొఫెసర్) 2023 ఫలితాలలో అధ్యాపకుడి ప్రతిభ కనబరిచారు. తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ల రాము గౌడ్ జ్యోతి కళాశాలలో గణితం లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ఈ మేరకు విడుదల చేసిన యూజిసి నెట్ 2023 ఫలితాలలో అర్హత సాధించారు. దీనికి గాను కళాశాల అధ్యపకులు శ్రీకాంత్, పద్మ, అశోక్, షామిలి, నరేందర్, వెంకటేష్, ప్రిన్సిపాల్ షంశీర్, కరస్పాండెంట్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ ప్రతిభ కనబరిచిన గుగ్గిళ్ల రాము గౌడ్‌ను అభినందించారు.

# మానసిక ఒత్తిడి నియంత్రణ ద్వారానే ఉన్నతంగా రాణింపు

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**
**-వ్యక్తిత్వ వికాసం-మానవ విలువలు**
**-మానసిక ఒత్తిడి నియంత్రణపై అవగాహన**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జీవితంలో ఉన్నతంగా రాణించాలంటే మానసిక ఒత్తిడి నియంత్రణ ద్వారానే సాధ్యమవుతుందని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, మానవ విలువలు, మానసిక ఒత్తిడి నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చదువుతో పాటు మానవ విలువలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన వక్త ఉమా మహేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఎన్ఎస్ఎస్ పీఓ ధర్మపురి, అధ్యాపకులు శ్రీవల్లి, వాణి, బిక్షమయ్య, , శ్రావణ్, ఆదివిష్ణు, కృష్ణప్రసాద్‌లతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

**-ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిష్టర్ పరిశీలన**
**-జడ్పీటీసీ గీకురు రవీందర్**

చిగురుమామిడి, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని జడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. నవాబుపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం రోజున జడ్పీటీసీ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిష్టర్ పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా విద్యార్థులతో కలిసి తిన్నారు. అనంతరం పాఠశాలలోని పరిసరాలు, మూత్రశాలల పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రత్యేక క్లాస్‌లకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థుల కోరిక మేరకు అక్షర ఫౌండేషన్ నుంచి అల్పాహారం అందిస్తామని జడ్పీటీసీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఎస్ఎంసీ చైర్మన్ బోయిని పద్మ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఠాకూర్ రానా, బోయిని వంశీకృష్ణ, ప్రతాప్ సింగ్, వేణుగోపాల్, పిల్లి తిరుపతి, విజయ్‌కుమార్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై బిఎల్ఓలకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణపై శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో బిఎల్ఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ లగిశెట్టి భూపతి ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్ జాబితాలోని తప్పు ఒప్పులను సరిచేయాలని ఓటరు నమోదు పకడ్బందిగా నిర్వహించాలని బిఎల్ఓలకు సూచించారు. అదేవిధంగా 18 ఏళ్లు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ఒక ఇంటిలో వేర్వేరు చోట్ల ఉన్న ఓటర్లను ఒకే పోలింగ్ బూత్‌లో వచ్చే విధంగా చూడాలని అన్నారు. ప్రతీ బిఎల్ఓలు అందుబాటులో ఉండి ఓటరు సవరణ, నమోదు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ శ్రీహరి, పంచాయతీ సిబ్బంది సత్యనారాయణలతో పాటు పలువురు బిఎల్ఓలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖోకు ఎంపికైన రామకృష్ణ విద్యార్థి

కోరుట్ల, ప్రభాతవార్త



కేరళలోని కాలికట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 26నుండి 30వ తేది వరకు జరుగబోయే ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో టోర్నమెంట్‌కు 2023-24లో శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ జట్టులో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ, ఫీజీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న కొడిమ్యాల శ్రీపాల్ ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపికైన శ్రీపాల్‌ను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియఅంజయ్యగౌడ్, పీడీ దయాత్రి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ శివారు ప్రాంతంలోని పెంటా ఉశాలు కొబ్బరి తోట గడ్డివాము దగ్ధమైంది. కొబ్బరి తోటలో సుమారు 15వందల గడ్డి కట్టలు నిల్వ ఉండగా, ప్రమాదశాత్తు నిప్పంటుకొని పెద్ద ఎత్తున మంటలు చెలరేగగా, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది మంటలు అర్పివేశారు. ఈ ప్రమాదంలో 15వందల గడ్డి కట్టలు బూడిదయ్యాయి.

# కోరుట్ల వార్త

## ధనుర్మాస ఉత్సవాలకు ముస్తాబైన శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వర ఆలయంలో శ్రీవారు ధనుర్మాస ఉత్సవాలకు ముస్తాభయ్యారు. ఈ నెల 17నుండి జనవరి 16వ తేది వరకు ఈ ఉత్సవాలు కొనసాగనుండగా, డిసెంబర్ 17న సుప్రభాతసేవ, అభిషేకాలు, 23న వైకుంఠ ఏకాదశి, జనవరి 1న తిరువాయ్, 2న ముడి సేవాకాలం నమ్మళ్వార్, 3న పరమపదోత్సవం, 5న లక్ష పుష్పార్చన, 8న సహస్రదీపా లంకరణ, 10న స్వామివారి అమ్మవార్లకు మంగళ స్నానాలు, అభిషేకాలు, 11న కుడారై ఉత్సవం, 13న శ్రీగోదారంగ నాథుల కళ్యాణ, 14న ఉంజల్ సేవ, ఏకాంత సేవ, 16న చక్రస్నానం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహామూర్తి తెలిపారు.

## ఘనంగా ప్రొఫెషనల్ డే వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలో ప్రొఫెషనల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు పలు రకాల కులవృత్తుల, ప్రొఫెషనల్ వృత్తిలో ఉండే ప్రతి ఒక్క రంగానికి చెందిన వేశాధారణలు వేయగా పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానాచార్యులు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ చిన్నపిల్లలు సమాజంలో ప్రజలకు వివిధ రకాల సేవలందించే వృత్తుల గొప్పతనం, చిన్నవయస్సులోనే వాటిపై అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. భవిష్యత్తులో విద్యార్థి దశ నుండి యుక్త వయసులో ఉన్న విద్యాభ్యాసం చేసి సమాజ సేవలో ఉపయోగపడే ప్రొఫెషనల్ వృత్తిలో స్థిరపడటం, ప్రజలకు సేవలు అందించడం వంటి వాటిపై విద్యార్థులకు నేరుగా నేర్పించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన మాతాజీలు వనిత, నవ్య, స్నేహలత, నేహాలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభందకారిని, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మధుయాస్కీ జన్మదిన వేడుకలు

**రోగులకు దుప్పట్ల పంపిణీ**

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ పీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్ జన్మదిన వేడకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కీ కీలకపాత్ర పోషించారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంపీ హోదాలో పార్లమెంట్ లోపల, తెలంగాణ సమాజంలో అనేక పోరాటాలు చేసి తెలంగాణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదింపచేయడంలో తనదైన శైలితో కృషి చేశారన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎంపీగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి పనులు చేశారని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికై పాటు పడ్డారన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆస్ప త్రిలోని పేద రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు నయీం, నాయకులు శంకర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, రాజ్వి, వెంకటేశం, భాస్కర్, సత్యం, జనీల్, అమీర్, వసీం, శంకర్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి రెండవసారి తనిఖీల్లో దొరికితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తాం

### ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
పోలీసుల తనిఖీలలో మద్యం సేవించి ఎవరైనా రెండవసారి దొరికినట్లయితే వారి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో తేది 04-12-2021 రోజున ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు రెండవసారి మద్యం తాగి పట్టుబడిన కుడిసెల తిరుపతి తండ్రి సాయిలు 44 వయస్సు అనే వాహనదారుని జగిత్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వారు కోర్టులో చేయడం ప్రొడ్యూస్ చేయగా,స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని ట్రాఫిక్ ఎస్సై రాంచంద్రం మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి,కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.రెండవసారి తాగి దొరికిన వారికి డ్రైవింగ్ లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలియజేసినారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడి కోర్టుకు రాకుండా తప్పించుకొని తిరుగుతున్న వారికి కూడా త్వరలో పట్టుకొని కోర్టులో ప్రొడ్యూస్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# జగిత్యాలలో మాజీ ఎంపి మధుయాష్కీ జన్మదిన వేడుకలు

### కేక్‌కట్ చేసి కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో జగిత్యాల కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్‌కట్‌చేసి,సంబురాలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కీ,కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.సోనియాగాంధీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు అందరూ కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం,బండ శంకర్,రఘువీర్‌గౌడ్,పట్టణ కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండ మధు,కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు దుర్గయ్య,నక్క జీవన్,నాయకులు బింగి రవి,బొల్లి శేఖర్,నేహాల్,ఆకుల నాగరాజు,పాల్గొన్నారు.

# చేతికొచ్చిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన కోతులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన రైతు అల్లం రమేష్ పోత్కపల్లి గ్రామంలో రెండు ఎకరాల భూమిలో మొక్కజొన్న వేశారు. పంట చేతికొచ్చే సమయంలో కోతుల దాడికి మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని అధికారులు గ్రామంలో ఎక్కువ కోతులు ఉన్నా కానీ పట్టించుకోకపోవడంతో చేతికి వచ్చిన మొక్కజొన్న పంటను కోతులు పూర్తిగా ధ్వంసం చేసిన పెరడి ని చూసి రైతు అల్లం రమేష్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన నష్ట పరిహారాన్ని ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు.

# వృద్ధాశ్రమానికి రూ.6 వేలు అందజేత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ గుట్టరాజేశ్వర స్వామి గుట్ట ప్రక్కన శివనగర్ కాలనీలో వున్న శివగాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి రూ.6 వేలు ఆర్థిక సాయం అందజేశారని శుక్రవారం ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ తెలిపారు.జగిత్యాల విద్యానగర్‌కు చెందిన క్యాస సంతోష్ రెడ్డి-ప్రణీత దంపతుల కొడుకు కార్తికేయ రెడ్డి జన్మదినం సందర్భంగా రూ.6 వేలు అందజేసినట్లు శివశంకర్ తెలిపారు.ఈ సందర్భంగా దాత క్యాస సంతోష్ రెడ్డి తల్లిదండ్రులు అంజయ్య,వకుల దంపతులు ఆశ్రమాన్ని సందర్శించి డబ్బు అందజేసి,వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని ఆరాధిస్తూ భక్తిమార్గంలో నడవాలి

### ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ స్వరూప

### పొలాస ఆలయంలో లలితసహస్రనామ పారాయణం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలకు విలువలేకుండా పోయిన సందర్భంగా ప్రతి ఒక్కరు లలితా అమ్మవారిని ఆరాధించి భక్తిమార్గంలో పయనించాలని 108 శ్రీచక్ర లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు.జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహి లలితమాత ఆలయంలో శుక్రవారం మహిళలు లలితసహస్రనామ స్తోత్ర పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శుక్రవారం దేవాలయంలో ఉదయం 11 గంటలకు ఆలయంలో ప్రతిష్ఠించిన 108 శ్రీ చక్రాలకు సుహాసినిలు కుంకుమ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

# ఏకగ్రీవంగా సహకార శాఖ నాన్ గెజిటెడ్ కార్యవర్గం

పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి జిల్లా తెలంగాణ సహకార శాఖ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. పెద్దపల్లిలోని యూనియన్ కార్యాలయంలో ఈ ఎన్నిక జరిగినట్లు జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ తెలిపారు. సహకార శాఖ అధ్యక్షులుగా మహమ్మద్ ముఫాస్సిర్ అహ్మద్, కార్యదర్శిగా జి.శ్రీకాంత్, కోశాధికారిగా కె.కిషోర్‌ను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యవర్గాన్ని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. సభ్యులందరూ కష్టపడి పని చేస్తూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని, అందుబాటులో ఉంటూ ఉద్యోగుల అభ్యున్నతికై, వారి సమస్యలపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, తద్వారా జిల్లాకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, రామగుండం యూనిట్ అధ్యక్షులు సందీప్ రావు, పెద్దపల్లి రూరల్ అధ్యక్షులు ఎ.సురేష్, సిబ్బంది ఉన్నారు.



## జగిత్యాల వార్త

# అడ్లూరిని ప్రభుత్వ విప్ నియామకం పట్ల హర్షం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వ విప్‌గా నియామకం కావడం పట్ల మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి,బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్‌లు హర్షం వ్యక్తం చేశారు. జగిత్యాలలో శుక్రవారం వారు మాట్లాడుతూ మొదటిసారిగా ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టిన లక్ష్మణ్‌కుమార్‌కు కాంగ్రెస్ ప్రభుత్వంలో విప్‌గా నియామకం శుభ పరిణా మమన్నారు.ధర్మపురి నియోజ కవర్గం అభివృద్ధికి దోహదపడే విధంగా లక్ష్మణ్‌కుమార్‌కు ప్రభుత్వ విప్ పదవి కట్టబెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు నర్సాగౌడ్,శంకర్,రామగౌడ్, లింగన్న, చారి,చల్ల తిరుపతి,గాదె ప్రభాకర్,మ్యాకల ధర్మయ్య,గాదె శంకర్‌లు అడ్లూరికి ప్రభుత్వ విప్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.లక్ష్మణ్‌కుమార్ నియమకానికి సహకరించిన కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,తదితరులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ సేవలనువినియోగించుకోవాలి

### -సిడిపివో వీరలక్ష్మి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లులకు,పిల్లలకు అందించే సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జగిత్యాల సిడిపివో వీరలక్ష్మి అన్నారు.జగిత్యాల పట్టణంలోని కొత్తవాడ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపివో వీరలక్ష్మి మాట్లాడుతూ 6 నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారాన్ని అందించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా అయ్యే కోడిగుడ్లు,పాలు బాలమృతాన్ని గర్భిణులు,పిల్లలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు.3 సంవత్సరాలు దాటిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య ద్వారా పిల్లల్లో మానసిక వికాసం పెంపొందడంతో పాటు సృజనాత్మకత,ఇతర నైపుణ్యాలు అలవడతాయన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూపరాణి,అంగన్వాడీ టీచర్లు రజిత,ఏ.మాధవి,వి.మాధవి,తల్లులు పాల్గొన్నారు.

# రైతుబంధు దరఖాస్తుల స్వీకరణ

మల్హర్‌రావు, డిసెంబర్ 15, ప్రభాతవార్త
మండలంలో కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చి, అస్సైన్ ధరణిలో డిఎస్‌లో నమోదు అయిన రైతులు యాసంగి రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అత్తే సుధాకర్ తెలిపారు. ఇంతకముందు రైతుబంధు వచ్చిన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, కేవలం నూతనంగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు మాత్రమే దరఖాస్తు ఫారం నింపి దానికి పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ జత చేసి క్లస్టర్ ఏఈఓలకు ఇవ్వాలనికోరారు.

# ఫార్మసిటి రద్దు నిర్ణయం దారుణం

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

హైదరాబాద్ అభివృద్ధితో పాటు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కెసిఆర్ ప్రభుత్వం పొల్యూషన్ రహిత ఫార్మసిటి ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు అత్యధిక ఉద్యోగాలు కల్పించేదిశగా ప్రయత్నించగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఫార్మసిటి ఏర్పాటును రద్దు చేయడం దారుణమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తన ట్విటర్‌లో శుక్రవారం పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రయోజనాల దృష్టా ్య బిఆర్ఎస్ ప్రభుత్వం పొల్యూషన్ రహిత ఫార్మసిటిని ప్రజల అభిప్రాయం సేకరించి వారి అభిప్రాయం అభిష్టాం మేరకు హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తానని తెలుపగా మెజార్టీ ప్రజలు, రైతులు ఒప్పుకుని అట్టి నిర్మాణానికి తమ భూములు ఇచ్చారాని తెలిపారు. ఇట్టి ఫార్మసిటి ఏర్పాటుతో తెలంగాణ ప్రజలకు ప్రత్యక్షంగా 5లక్షల, పరోక్షంగా 10లక్షల ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఇట్టి ప్రాజెక్టు కెసిఆర్ మానస పుత్రికని తెలిపారు. కాగా నూతనంగా ఏర్పడిన కా ంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి ఫార్మసిటి ఏర్పాటును రద్దు చేస్తానని నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపిస్తాం

**-నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామగౌడ్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో కోరుట్ల నియోజకవర్గంలోని ఆయా ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపిస్తామని నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూదరి రామగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోగ్రామ పంచాయితీ నుండి మొదలుకుని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటిలలో జరిగిన అవినీతిపై నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పరమైన విచారణ జరిపించి అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై, భూ కబ్జాదారులు, అక్రమ నిర్మాణాదారులపై కఠిన చర్యలు తీసుకొబడునని హెచ్చరించారు. భూ కబ్జా బాధితులు అన్యాయం జరిగిన బాధితులు ఎవరైనా ఎప్పుడైనా తమను సంప్రదించగలరని వారికి అండగా నిలిచి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. కా ంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందె మారుతి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఎ ముకీం, నాయకులు దుర్గం శేఖర్, గోపిడి అక్కపల్లి, సోమిడి శివ, శ్రీధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు జీవన భృతిని కల్పించాలి

**- ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన**

చందుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశ పెట్టడంతో ఆటో కార్మికులకు జీవనోపాధి లేకుండా పోయిందని ఆటో యూనియన్ అధ్యక్షులు బత్తుల కమలాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఆటో కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులకు ప్రతి నెల 15వేల రూపాయలను జీవన భృతి కింద చెల్లించాలని అన్నారు. ఆటో కార్మికుల కోసం ప్రత్యేక పాలసీని అమలులోకి తీసుకు రావాలని అన్నారు. బస్టాండ్ ఆవరణలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆటో కార్మికులు మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించడం సంతోషకరమే కానీ ఉచిత ప్రయాణ నేపథ్యంలో లక్షల్లో ఆటో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని, అలాంటి ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక పాలసీని అమలు చేయాలని కోరారు. అలాగే ప్రతి ఆటో కార్మికునికి ప్రతి నెల 15వేల రూపాయల జీవన భృతిని అందించాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు దేవరాజు బాబు, శ్రీనివాస్‌తోపాటు పెద్ద ఎత్తున మండలంలోని ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## అమరులైన ధృవతారల చిహ్నమే నక్షత్రం

**- ఎఐటియుసిని గుర్తింపు సంఘంగా గెలిపించండి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో గని కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ ఎర్ర జెండా లెత్తి ఉద్యమాలు నడుపుతూ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరులెందరూ ఎఐటియుసిలో ఉన్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ ఏరియాలోని జిడికె 2ఎ గని, ఏరియా వర్క్‌షాప్‌లలో జరిగిన గేట్ మీటింగ్‌లలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గోలేటి నుంచి కొత్తగూడెం వరకు, మందమర్రి నుంచి మణుగూర్ వరకు మెరికల్లాంటి నాయకులు బలిదానమైన చరిత్ర ఎఐటియుసికి మాత్రమే ఉందని అన్నారు. గెలవలేక పోయిన ఓట్లు చీల్చి యాజమాన్యం తొత్తులకు మాత్రమే ఉపయోగపడే సంఘాలను నమ్మి మోసపోవద్దని, ఓటును సద్వినియోగం చేసుకోవాలని, త్యాగధనుల చిహ్నమే నక్షత్రం అని గుర్తు చేస్తూ ఎఐటియుసిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు గౌతం గోవర్ధన్, బోగ సతీష్‌బాబు, గండి ప్రసాద్, మిట్ట శంకర్, పెర్క మహేందర్. పి.నాగేందర్, కె.వెంకన్న, ఎర్రవెల్లి రాజేశ్వర రావు, పెర్క రమేష్, సోహెల్, బలుసు రవి, దొంత సాయన్న, ఎల్.రాజకిశోర్, ఎం.దేవేందర్ రెడ్డి తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త



## తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని చెర్లకొండాపూర్ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు సుద్దాల అంజయ్యగౌడ్ శుక్రవారం తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలపాలైనట్లు గీతా కార్మికులు, గ్రామస్థులు తెలిపారు. వివరాళ్లోకి వెళితే అంజయ్య రోజు మాదిరిగానే గ్రామ శివారులోని తాటి చెట్టు ఎక్కగా ఒక్కసారిగా మోకు జారీ పోవడంతో చెట్టుపై నుండి పడి కింద పడిపోయినట్లు తెలిపారు. కింద పడడంతో చేతికి, తలకి, కాలుకు తీవ్ర గాయాలవ్వగా జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. కాగా బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘ అధ్యక్షుడు పెరుమాండ్ల భూమగౌడ్, నాయకులు ఆరెళ్ళ రాజగౌడ్, జగన్‌గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు దంత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట కళాశాలలో విద్యార్థులందరికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దంత సంరక్షణపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దంత వైద్య నిపుణులు డా.ముస్తాక్ ఆహ్మద్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల అందరి దంతాలు పరిశీలించి అవసరైన తగు చికిత్స అందజేసి మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు సేవలందించిన డాక్టర్‌ని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు శాలువతో సన్మానం చేసి కృతజ్ఞతలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి చిలకురి శ్రీనివాస్, సీనియర్ ఉపన్యాసకులు కొక్కుల గంగాధర్, బొడ్డు శ్రీనివాస్, జగపతి, నర్సయ్య, రాజేశ్వర్‌రావు, మహేశ్వరి, ప్రతిభ, మంజుల, కిరణ్‌కుమార్, భార్గవి, ఆమీనా, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణగౌడ్ కుటుంబానికి సాయం అందించడం ఎంతో అనందాన్నిచ్చింది

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మండలంలోని వెంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన నాయిని కృష్ణ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.20వేలను అందజేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని కొమ్ముల రాజేశ్వర్‌రెడ్డి 'ప్రభాతవార్త'తో శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో నాయిని కృష్ణగౌడ్ కుటుంబానికి చేదోడు వాదోడు ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ముస్కు శంకర్‌గౌడ్, ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీన్‌కుమార్, మామిడి మహేశ్వర్‌రెడ్డి, ఎన్‌టిఆర్, అల్లూరి సుకుమార్, ఏలేటి రాంరెడ్డి, బద్దం అంజిరెడ్డి, నల్ల తిరుపతిరెడ్డి, మారు రాజేంధర్, నలిమెల అంజిరెడ్డి, మగ్గిడి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంచలోహ ఉత్సావ విగ్రహం బహూకరణ

పరకాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త

షష్టి జాతరను పురస్కరించుకొని పరకాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి- వాణి దంపతులు, కుమార్తెలు రచనరెడ్డి నిఖిల రెడ్డిలు సుమారు రూ.4లక్షల విలువ చేసే పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని శుక్రవారం భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయానికి బహూకరించారు. ఆలయ మండపంలో ఉత్సవ మూర్తులకు దాన్య, జల, పుష్ప ఆదివాసాల అనంతరం పంచామృత అభిషేకాలు, విశేషపూజలు జరిపారు.

# సిరిసిల్లలో ఆటో కార్మికుల భారీ నిరసన ర్యాలీ

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :






ఆర్‌టిసి బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంతో తమ ఉపాధి దెబ్బ తిన్నదని జిల్లా కేంద్రంలో ఆటో కార్మికులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో ఆటో కార్మికులు తమ ఆటోలతో పెద్ద ఎత్తున కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో తాము ఉపాది కోల్పోయి తమ కుటుంబాలను సాదుకునే పరిస్థితి లేకుండ పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్‌లకు ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్‌లకు ప్రతి నెల జీవన భృతి కింద 10 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్‌లకు ఐదు లక్షల జీవిత భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేపట్టారు. తమ డిమాండ్‌లను నెరవేర్చకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన తహసీల్దార్

రుద్రంగి ప్రభాతవార్త:



కేజీబీవీ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని స్థానిక తహసీల్దార్ శ్రీలత అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను తహసీల్దార్ శ్రీలత తనిఖీ చేసి విద్యా బోధన, భోజన మెనూ, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి సూచించారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలోని భోజన మెనూ సరిగా అమలు చేయాలన్నారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలోకి మగవారిని అనుమతించకూడదని పాఠశాల ఆవరణలో ఎవరైనా అపరిచితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, ప్రత్యేక అధికారి మంకు వనితలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు


ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబును తెలంగాణ అంబేద్కర్ సచివాలయంలో ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిగా నియమితులై బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌బాబుకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సత్కరించి, అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. కలిసిన వారిలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కొలిపాక శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరుసం రవీందర్, ఇటిక్యాల రమేష్, నారోజు రమేష్, బగ్గని రాజేశం తదితరులున్నారు.

## వాట్సప్ స్పందన భాదిత కుటుంబానికి అండగా నిలిచిన పోలు రాము రమేష్

తిమ్మాపూర్.ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన నడిగొట్టు కనకయ్య కూతురు నడిగొట్టు స్వరూప అనారోగ్యంతో మృతి చెందిన విషయం వాట్సాప్ ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము -రమేష్ మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి .వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతితెలిపి ఆపద సమయంలో అండగా ఉండాలని మృతుని కుటుంబసభ్యులకు రూ..5000ఆర్దిక సహాయం అందించారు.గ్రామస్తులు అంతా నా కుటుంబసభ్యులే,ఎవరికి ఆపద వచ్చినా అండాగా ఉంటానిని తెలిపారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా నేనుంటా

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని ప్రతీ బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా నేనుంటానని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం రాఘవాపూర్‌లోని బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని, ఈ రోజు ఓటమి రేపు గెలుపునకు నాంది అని, ప్రతీ కార్యకర్త అధైర్యపడకుండా ముందుకు సాగాలని, ప్రతీ కార్యకర్తకు అండగా నేనున్నానంటూ భరోసానందించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఎప్పుడూ వెన్నుదన్నుగా ఉండి, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, బాలాజీ రావు, బండారి శ్రీనివాస్ తదితరులున్నారు.

**రాజన్న సిరిసిల్ల వార్త**

## వికాస్ డిగ్రీ కళాశాలలో ఆఫ్ క్యాంపస్ డ్రైవ్

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :




జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ మరియు పిజీ కళాశాలలో ఆఫ్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారం కళాశాలలో వికాస్ డిగ్రీ కళాశాల, యాక్సిస్ బ్యాంక్ ఆద్వర్యంలో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ కోసం ఆఫ్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ డ్రైవ్ కార్యక్రమంలో 68 మంది సెలెక్ట్ అయ్యారు. ఎంపికైన యువతీ, యువకులను వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి, ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్స్ గాలి వేణు, బల్ల కిరణ్, హెచ్‌ఆర్‌లు సంతోష్‌కుమార్, వినయ్‌లు పాల్గొన్నారు.

## కెకె మహేందర్ రెడ్డిని కలిసిన వస్త్ర ప్రముఖులు

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డిని వస్త్ర ప్రముఖులు కలిశారు. శుక్రవారం ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో కెకె కలిసి వస్త్ర పరిశ్రమపై చర్చించారు. వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలు, రావాల్సి న బిల్లులు తదితర వాటిపై కెకెకు పాలిస్టర్ అసోసియేషన్ అద్యక్షులు మండల సత్యం, ప్రతినిధులు ఎల్దండి దేవదాస్, బూట్ల నవీన్ తదితరులు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, నాయకులు ఆకునూరి బాలరాజు, ఎల్లె లక్ష్మీనారాయణ, గోలి వెంకట రమణ, వైద్య శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి ఆద్వర్యంలో ఆ పార్టీలో చేరారు. శుక్రవారం సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో 38వ వార్డుకు చెందిన పిట్టల శ్రీకాంత్ మరో 50 మంది పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి మహేందర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, మాజీ కౌన్సిలర్‌లు ఎల్లె లక్ష్మీనారాయణ, ఆకునూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ అభివృద్ధి నా బాధ్యత.. ప్రజలతో మమేకమై ఉండూ

### - ప్రణవ్‌బాబుకు ఐటి మంత్రి శ్రీధర్‌బాబు భరోసా



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం నాటి నుండి నేటి వరకు చారిత్రాత్మకమైన నియోజకవర్గమని, కాంగ్రెస్ గడ్డ అని, జరిగింది.. జరిగిపోయింది.. నియోజకవర్గ ప్రజలతో మమేకమై ఉండూ.. వారి కష్టసుఖాలలో పాలు పంచుకో.. నియోజకవర్గం అభివృద్ధి నా బాధ్యత అంటూ హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబుకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సచివాలయంలో భరోసా ఇచ్చారు. శుక్రవారం నాడు ప్రణవ్‌బాబు మర్యాదపూర్వకంగా మంత్రి శ్రీధర్‌బాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలతో కలిసి నడవాలని శ్రీధర్‌బాబు సూచించినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలను తూచ తప్పకుండా 100రోజుల్లో అమలు చేస్తామన్నారు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సర్వసాధారణమన్నారు. ఇప్పుడు ప్రజల మధ్యనే ఉండాలని, ప్రజల అవసరాలను గుర్తించి, వాటి అమలుకు కృషి చేయాలని శ్రీధర్‌బాబు ప్రణవ్‌కు సూచించినట్లు తెలిసింది. ప్రణవ్ వెంట పలువురు హుజూరాబాద్ ప్రాంత సీనియర్ నాయకులు ఉన్నారు.

# రాజన్న ఆలయంలో ఆర్జిత సేవల నిలిపివేత

### - మేడారం జాతర నేపథ్యంలో శుక్ర, శని, ఆది, సోమవారాల్లో గర్భాలయ దర్శనాలు బంద్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ సమయంలో ఆర్జిత సేవలను నిలిపివేయనున్నారు. ఫిబ్రవరి మాసంలో మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఉన్న నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నారు. శుక్ర, శని, ఆది, సోమ వారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే నేపథ్యంలో ఉత్తర్వులు జారీ చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజుల్లో ఆర్జిత సేవలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ నిబంధనలు ఫిబ్రవరి 2024 వరకు కొనసాగుతాయి. ఒక వేళ భక్తుల రద్దీ తక్కువగా ఉండి పూజలకు ఇబ్బంది లేని సమయంలో గర్భాలయంలో అన్న పూజలకు భక్తులకు అనుమతిస్తారు. ఈ నిబంధనలకు భక్తులు సహకరించాలని ఆలయ అధికారులు కోరారు.

# మంత్రి శ్రీధర్‌బాబు రాక కోసం ముస్తాబవుతున్న మంథని

### - ప్రధాన కూడళ్లలో వెలసిన ఫ్లెక్సీలు



**మంథని - ప్రభాతవార్త:** మంథని ఎమ్మెల్యేగా 5వ సారి ఘనవిజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి భాధ్యతలు స్వీకరించి వారం రోజుల పాటు హైదరాబాద్‌లో బిజిబిజి కార్యక్రమాల్లో పాల్గొంటున్న శ్రీధర్‌బాబు రాక కోసం మంథని పట్టణం ముస్తాబైంది. రాష్ట్ర మంత్రిగా భాధ్యతలు స్వీకరించిన అనంతరం అసెంబ్లీ నిర్వాహణలో, స్పీకర్ ఎన్నికలో, ప్రోటెం స్పీకర్ నియామాకంలో కీలక భూమిక పోషించిన శ్రీధర్‌బాబు వివిధ శాఖల సమీక్షా సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో కలసి పాల్గొని అనేక అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసింది. కాగా మరో రెండురోజుల్లో నియోజకవర్గం కేంద్రానికి రాష్ట్ర మంత్రి హోదాలో తొలిసారిగా తమ నాయకుడు శ్రీధర్‌బాబు వస్తున్న సందర్భంగా మంథని పట్టణంతో పాటు నియోజకవర్గం ప్రారంభం నుండి మంథని వరకు ఘన స్వాగతం పలుకటానికి కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగానే మంథని పట్టణంలో కాంగ్రెస్ నాయకులు పోటాపోటిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారను. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

**తమ నాయకుడు వచ్చే రోజు మాకు పండుగే: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**



మంథని ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి రాష్ట్ర మంత్రిగా భాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా మంథనికి వస్తున్న సందర్భంగా మా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పండుగ లాగా ఉంటుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ తెలిపారు. తమ నాయకుడు మంత్రి హోదాలో మంథనికి వస్తున్న సందర్భంగా మంథని మండలం పరిదిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రధాన రహదారివెంట స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా మంథని పట్టణంలో ఫ్లెక్సీలను ఏరా్పటు చేశామని మంథని పట్టణంలోకి ఘనంగా స్వాగతం పలుకుతామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ఘనంగా స్వాగతం పలుకాలన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన

# లొంకకేసారం సర్పంచ్ ఎండి.మంజూర్



**రామగిరి-ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు భాద్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ సెక్రెటేరియట్ లోని తన చాంబర్ లో లొంకకేసారం సర్పంచ్ ఎండి.మంజూర్ శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంజూర్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన శ్రీధర్‌బాబు రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఐటీ రంగంలో ఉద్యోగవకాశాలు కల్పించడంతో పాటు వివిధ పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రికి విన్నవించారు.అనంతరం లొంకకేసారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం మరియు బ్రిడ్జి,వీధిదీపాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని శ్రీధర్‌బాబు కి వినతిపత్రం అందజేశారు.మండలంలోని లొంకకేసారం మరియు కల్వచర్ల గ్రామాలకు సబంధించి రైతులు, ప్రజల రాకపోకలకు వీలు లేకుండా మధ్యలో వాగు ఉన్నందున వాగు పైన బ్రిడ్జి వేసి లొంకకేసారం ఖబ్రస్థాన్ నుండి పెద్దమ్మతల్లి ఆలయం మీదుగా మారుతి నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు కేటాయించవలసిందిగా శ్రీధర్‌బాబు ను వారు కోరారు. లొంకకేసారం లోని క్రీడా ప్రాంగణం నుండి వైకుంఠధామం వరకు నిత్యం రైతులు,ప్రజలు వెళ్ళే ప్రధాన రహదారి సరిగా లేనందున మరియు రోడ్డుకు ఇరువైపుల వీది దీపాలు లేకపోవడం,వర్షాకాలం సమయంలో రహదారి బురదమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారని ఇట్టి సమస్యను పర్కిరించాలని వేడుకున్నారు.అలాగే వైకుంఠదామానికి వెళ్ళడానికి వీలు లేకుండా మధ్యలో ఉన్నటువంటి ఎస్సారెస్సి కెనాల్ పై ఉన్న చిన్న బ్రిడ్జిని కాస్త వెడల్పు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించగలరని, దీనిని దృష్టిలో ఉంచుకోని సీసీ రోడ్డు నిర్మాణం,వీధిదీపాలు,బ్రిడ్జి కొరకు నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని మంత్రి శ్రీధర్‌బాబు ను సర్పంచ్ మంజూర్ కోరడం జరిగింది.వారివెంట కల్వచర్ల మాజీ సర్పంచ్ దేవ రామస్వామి ఉన్నారు.

# సరైన సమాయానికి రారు.. సక్రమంగా పనిచేయరు

### - పదకొండు దాటిన పత్తలేని ప్రభుత్వ అధికారులు

### - మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఖాళీ కుర్చీల దర్శనం


**మల్లాపూర్ - ప్రభాతవార్త :** సర్కార్ ఉద్యోగులు చేసే సార్లు సరైన సమయానికి రారు...మండల ప్రజలకు సరైన రీతిలో సక్రమంగా పని చేయరు అన్న పరిస్థితి మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతుంది. ఉదయం 11గంటలు దాటిన ప్రభుత్వ ఆధికారులు ఏ ఒక్కరు సైతం హాజరు కాలేదు. కేవలం కార్యాలయంలో ఉన్న అటెండర్, కాంట్రాక్ట్ పద్దతిలో కంప్యూటర్ అపరేటర్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రమే డ్యూటిలో ఉన్నారు. సర్కార్ ఉద్యోగులైన ఎంపిడిఓ, ఎంపిఓ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌లు హాజరు కాలేదు. మండలానికి పెద్ద దిక్కుగా ఉన్న ప్రజా పరిషత్ కార్యాలయం ఖాళీ కుర్చీలతో దర్శన మిస్తున్నాయి. సంబంధిత పనులపై మండల వ్యాప్తంగా 23 గ్రామాల నుండి వచ్చే ప్రజలకు తరుచూ ఇబ్బందులు తప్పడం లేదు. నేడు కోరుట్ల ఎమ్మెల్యేగా గెలిపొంది మల్లాపూర్ మండలంలో మొట్టమొదటి సర్వ సభ్య సమావేశానికి కల్వకుంట్ల సంజయ్ హాజరు కానున్నారు. ఇలాంటి అధికారుల పనితీరుపై సంబంధితా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ఈ విషయమై ఎంపిడిఓ రాజ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.... విధుల్లో భాగంగా గ్రామాలలో తాను పర్యటించానని, ఈ విషయమై సంబంధితాకారులపై పూర్తి విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తానని తెలిపారు.





## ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయంలో నూతన విగ్రహ ప్రతిష్టా, సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి సునీత రాజేందర్ యాదవ్, గోపగాని సారయ్య గౌడ్, దేవాలయ చైర్మన్ మండల భాస్కర్ రెడ్డి, ముద్దసాని రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ మండల సత్యనారాయణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరే సంతోష్, తమ్మనవేని శ్రీనివాస్, బోన్ల శ్రీనివాస్, రాపల్లి సంతోష్, అనుముల మహేష్, రాపల్లి రమేష్, వేల్పుల శ్రీనివాస్, కొండేటి రాజయ్య, తోట సంజీవ్, జూలపల్లి సర్పంచ్ నర్సింగ్, కట్కూరి సుధాకర్ రెడ్డి, రాఘవాపూర్ సర్పంచ్ వెంకటేష్, అడప వెంకటేశం, ఓదెలు యాదవ్, సాంబి రెడ్డి, గన్నమనేని తిరుపతి రావు తదితరులున్నారు.



# రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

### - మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్



**రామడుగు ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంటు స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని కొరుటపల్లి గ్రామంలోని మండల పరిషత్ అద్యక్షురాలు కలిగేటి కవిత లక్ష్మణ్ నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లి ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండాలని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి ఆదరణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సింగిల్ విండో చైర్మెన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, మాజీ ఎంపిపి మార్కొండకృష్ణారెడ్డి, పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్‌లో మహా రుద్రసహిత సహస్ర చండీ మహాయాగం

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో రుత్విక్కులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి మహారుద్రసహిత సహస్ర చండీ మహాయాగం సన్నాహక సమావేశానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చండీమాతను చాలా గొప్పగా ఆరాధిస్తామని, ఈ సంవత్సరం సైతం ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు దేశరాజుపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థలో 100 మంది రుత్విక్కులచే వైభవోపేతంగా వేద మంత్రాల మధ్య గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. యాగం నిర్వహించడానికై అన్ని సన్నాహాలను పూర్తి చేస్తున్నామని తెలుపుతూ అమ్మవారిని పూజించడం వలన సకల శుభాలు పొందుతామని, విజయం సాధించడంలో పై చేయి సాధిస్తామని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు, సాయంకాలం 4 గంటల నుండి 9 గంటల వరకు వైభవోపేతంగా వివిధ వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడునని చెప్పారు. ప్రత్యేకంగా 19వ తేదీ సాయంత్రం శ్రీ శివపార్వతుల కళ్యాణమహోత్సవం, 20వ తేదీన సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణమహోత్సవం, 22వ తేదీన మహాపూర్ణాహుతి చాలా విశేషంగా వేదఘోష మధ్య నిర్వహించబడునని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 1 గంటలకు అమ్మవారి తీర్థప్రసాదాలు, మహాప్రసాదం(భోజనం) వితరణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు బ్రాంచీల ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలి

**- జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ**



**కరీంనగర్ ప్రభాతవార్త:** దివ్యాంగులు వికసిస్తున్న పువ్వుల వంటి వారని, ఎటువంటి కల్మషమూ లేని వారని, వారి పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివ్యాంగుల పాఠశాలల్లో వారికి సేవలు అందిస్తున్న బోధన, శిక్షణ సిబ్బందిని అభినందించారు. దివ్యాంగులకు అపారమైన జ్ఞానం ఉంటుందని అన్నారు. దివ్యాంగుల కోసం గతంఓ ఎటువంటి ఉపకరణాలు ఉండేవి కావని, కానీ ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానంతో అనేక సహాయ ఉపకరణాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. దివ్యాంగులకు నిర్వహించిన ఆటలు, క్రీడల పోటీల్లో వారిలో ఉన్న ప్రతిభను గమనించానని, వారు ఒకరికొకరు సహకరించుకోవడం చూశానని తెలిపారు. మనసుతో చూస్తే ఎవరూ దివ్యాంగులు కాదని అన్నారు. ప్రపంచంలో ఎందరో దివ్యాంగులు ఎన్నో సాధించారని, అందులో సైంటిస్టులు, కవులు ఉన్నారని అన్నారు. లూయిబ్రెయిలీ, హెలెన్ కెల్లర్, సూరదాస్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు ఎన్‌జిఓల సహకారంతో ఉపాధి అవకాశాలు పరిశీలిస్తామని, సదరం సర్టిఫికెట్ల కోసం మెడికల్ స్లాట్ బుకింగ్‌లో తలెత్తే సమస్యలపై రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగుల నృత్యప్రదర్శనాలు, ఆలపించిన గేయాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాల్లో సేవలందించిన దివ్యాంగులను సత్కరించారు. ఆటలు, క్రీడల పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిఆర్‌డిఓ శ్రీలత, మెప్మా పిడి రవీందర్, డిఎంహెచ్‌ఓ లలితాదేవి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, సిడిపిఓ సబిత, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత అంజనారెడ్డి, ప్రిన్సిపాల్ నర్మద, చీటి రామారావు, నాగలక్ష్మి, రోజా, పరమేశ్వర్, ఉమారాణి, దివ్యాంగుల సంక్షేమ సంఘాల బాధ్యులు కట్ట రవీందర్, జక్కం సంపత్, కైరి అంజయ్య, వైనం శ్రీనివాస్, కొలకాని నర్సయ్య, కొత్తూరి స్వామి, సాధు మునీందర్ రెడ్డి పాల్గొన్నారు.



# జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం
# నూతన తాత్కాలిక కమిటీ ఎంపిక

**- ఈనెల 21న ఉదయం 11 గంటలకు కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్‌లో**
**- జిల్లా మత్స్యశాఖ అధికారి దేవేందర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** నూతన జిల్లా పారిశ్రామిక సంఘం, కరీంనగర్ అడ్ హాక్ కమిటీని ఎన్నుకొనుటకు ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘములకు చెందిన అధ్యక్షులు ఐడీ గుర్తింపు కార్డులతో రావాలని జిల్లా మత్స్య శాఖ అధికారి దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ కరీంనగర్ అక్టోబర్ 2023 రోజున రద్దు చేయడం జరిగిందని, ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సంఘములచే జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం కరీంనగర్‌లో ఏర్పాటు చేయవలసి ఉన్నందున ఈనెల 21న ఉదయం 11 గంటలకు రెవెన్యూ గార్డెన్స్ కరీంనగర్‌లో నూతన అడ్ హాక్ తాత్కాలిక కమిటీని ఎన్నుకొనుట గాను నిర్ణయించడం జరిగిందన్నారు. నూతన అడ్ హాక్ తాత్కాలిక కమిటీని ఎన్నుకొనుటకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘమునకు చెందిన సమస్త అధ్యక్షులు తమ ఐడి గుర్తింపు కార్డులతో రావాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు
# పారమిత విద్యార్థి ఎంపిక



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బి.విశ్వేష్ అండర్ 16 బాలుర విభాగంలో జాతీయ స్థాయి సెస్టో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన రాష్ట్ర సెస్టో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్ షిప్ పోటీలలో బి.విశ్వేష్ అత్యధిక ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. డిసెంబర్ 16, 17, 18 రోజులలో పంజాబ్ రాష్ట్రంలోని ధూరీలో జరుగనున్న 2వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన బి.విశ్వేష్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావుతో పాటు డైరెక్టర్లు ప్రసూన, రాకేశ్ రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, పిఈటీ వేణు, రాజశేఖర్, సాగర్‌లు పాల్గొన్నారు.

# అభ్యసన ఫలితం - ఉన్నత లక్ష్యం

**- జగిత్యాల జిల్లాలో ఎసిఈఆర్‌టి బృందం పర్యటన**

**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో అమలు చేస్తున్న ఉన్నతి,లక్ష్యం అకాడమిక్ కార్యక్రమాలను పరిశీలించి,అమలుల్లో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు అవసరమైన సహకారం ఇచ్చేందుకు ప్రతి నెలా అకాడమిక్ మానిటరింగ్ నిర్వహిస్తున్నారు.ప్రతి ఉపాధ్యాయుడు తాను బోధించే ప్రతి తరగతి బోధనా అంశాలను తర్వాత పీరియడ్‌లో సాధన చేయించాలి.తద్వారా అందరు పిల్లలు తరగతి వారి,విషయ వారి ఆశించిన అభ్యసన ఫలితాలను సాధించేలా కృషి చేయాలనేది ప్రధాన ఉద్దేశం అన్నారు.ఇందులో భాగంగా ఎస్‌సిఈఆర్‌టి రాష్ట్ర మానిటరింగ్ అధికారులు మనోహరాచారి శ్రీనివాస్ నాయకత్వంలోని బృందం ఓల్డ్ హై స్కూల్ ,గర్ల్స్ హైస్కూల్ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు పాఠశాలల్లో బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు పరీక్ష పేపర్లు లెసన్ ప్లాన్లు టీచింగ్ డైరీలు ఎస్ఎ 1 పరీక్ష పేపర్లు మార్క్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు.తరగతి గదిలో బోధన పరిశీలనలు చేశారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి గ్రంథాలయానికి ప్రత్యేక పీరియడ్ నిర్వహించాలని ఉన్నత అమలుకు తగుసూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు కె. మనోహరాచారి ఇర్షద్ అలీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యప్రకాష్ బాలకిషన్, పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరావు పాల్గొన్నారు.



# కూతురు పుట్టిన రోజు సందర్భంగా
# పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తమ కూతురు జన్మదినం సందర్భంగా ఆ తల్లిదండ్రులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ బహుమతిగా అందించారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన భీమర లక్ష్మన్-రేణుక దంపతుల కూతురు సహన గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 4వ తరగతి చదువుతుంది. అయితే పుట్టిన రోజు సందర్భంగా గత సంవత్సరం కూడా అంగన్‌వాడీ కేంద్రానికి వీరు బీరువా వితరణ చేశారు. తమ కూతురు పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకొని ఈ విధంగా తోచినంతలో సహాయం చేయడం సంతోషంగా ఉన్నదని తల్లిదండ్రులు ప్రభాతవార్తతో అంటున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# శాసనసభ స్పీకర్ ప్రసాద్‌ను
# మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి దళిత స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గడ్డం ప్రసాద్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన వట్లభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.



# కాంగ్రెస్‌కు బంగారు పల్లెంలో ఆర్థిక వనరులను అప్పగించాం

**-ఆర్‌బిఐ నివేదిక చూడండి..**

**- మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని ఆర్థిక వనరుల అభివృద్ధిలో దేశంలోనే రెండోవ స్థానంలో నిలిచిందని, 10ఏళ్ల కాలంలో కేసిఆర్ ప్రభుత్వం ఎంతో శ్రమించి, సాధించిన ప్రగతి అని, దానికి నిలువెత్తు దర్పణం ఆర్‌బిఐ నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వ నిపుణులు చదివి.. చూడండి అని రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణలోని ఆర్థిక వనరులను బంగారు పల్లెంలో పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి అందించడం జరిగిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక వనరులలో రెండోవ స్థానంలో నిలిచిందని, ఆ వనరులను రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం వినియోగించుకుని, ప్రజలకు మంచి పరిపాలన అందించాలని, కోరుకుంటున్నామని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఆర్థిక వనరుల కన్న తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అభివృద్ధి సాదించాము అని చెప్పుకునే గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, తమిళ నాడు, కేరళ వంటి అనేక రాష్ట్రాల కన్న తెలంగాణ ఆర్థిక వన రుల సాధనలో దేశం లోనే రెండోవ స్థానంలో నిలిచిందని,



మొదటి స్థానంలో హర్యానా రాష్ట్రం ఉండగా, తెలంగాణ రెండోవ స్థానంలో నిలిచినట్లు, దేశంలోని 28 రాష్ట్రాల ఆర్థిక వనరుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ఆర్‌బిఐ చేసిన విశ్లేషణను విడుదల చేసిందని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్‌బిఐ నివేదిక ప్రకారంగా సొంతంగా ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 84.02 శాతంతో రెండోవ స్థానంలో నిలిచిందన్నారు. ఒక్క వ్యవసాయ రంగంలోనే నాలుగు వందల శాతం వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, దీనితో రాష్ట్ర ఆదాయం మరింత పెరిగిందన్నారు. వరి, మొక్కజోన్న, పత్తి, ఇతర పప్పు దినుసులు భారీ ఎత్తున తెలంగాణ రైతాంగం పండించడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరగడానికి దోహదపడిందని వినోద్‌కుమార్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్, నీటి సౌకర్యం నిరంతరం ఉండడం ద్వారా వ్యవసాయ

ఉత్పత్తులు ఆశించిన స్థాయికంటే ఎక్కువ శాతం దిగుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో నిరంతరంగా 24గంటల విద్యుత్ సరఫరా వల్ల మూడు షిఫ్టులలో పరిశ్రమలు పనిచేయడం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐటి రంగంలోని పరిశ్రమలలో ఎంతో పురోగతిని సాధించామని, తద్వారా రాష్ట్ర ఆదాయం బాగా పెరగడానికి ఈ రంగం దోహదపడిందన్నారు. 2014లో రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 7.778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉండగా, నేడు తెలంగాణ రాష్ట్రంలో 26వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ప్రజాస్వామ్య పరిపాలన అందించిందని వినోద్‌కుమార్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ప్రజలకు మంచి పనులు చేసి, దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని దానికి తమ వంతుగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సంపూర్ణ సహకారాలు అందిస్తామని మాజీ ఎంపి వినోద్‌కుమార్ స్పష్టం చేసారు.

# దేవాలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రంలోని శ్రీపోతూలూరి వీరేబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి మానకొండూర్ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్ సోదరి సాయిశివాని జ్ఞాపకార్థం, సాయిశివాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1,00,016 రూపాయలను సర్పంచ్ పృథ్వీరాజ్ తల్లిదండ్రులు పద్మారాణియాదగిరి శనివారం దేవాలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. సాయిశివాని ఫౌండేషన్ చైర్మన్ పద్మారాణియాదగిరిని దేవాలయ కమిటీ సభ్యులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. విరాళంగా అందజేసిన నగదును దేవాలయ అభివృద్ధికి వినియోగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్రహ్మయ్య, కటుకోజ్వల శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, ప్రేమ్, నందగిరి నాగాంజనేయులు, నందగిరి బలరాం, నందగిరి రాజేందర్, శానగొండ ఆంజనేయులు, వనపర్తి వీరబ్రహ్మం, శ్రీరామోజు వెంకటసిద్ధార్థచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు సంబరాలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ప్రభుత్వ విప్ నియమించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలిలో టపాకాయాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, ఏడూమోటలపల్లి సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం అనీల్ గౌడ్, నాయకులు ఆకుల విష్ణు, కడారి తిరుపతి, గండ్ర వెంకట్ రావు, చెట్ల కిషన్, కొండ మధుసూధన్ రెడ్డి, లైశెట్టి తిరుపతి, నాంపెల్లి, జీల రాకేష్ యాదవ్, కుంచె రాజేంధర్, మెతుకు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను అడ్డుకున్న వీణవంక గ్రామస్థులు..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కొండపాక, మల్లారెడ్డిపల్లి, కోర్కల్ గ్రామాల మానేరు నది ప్రభుత్వ ఇసుక రీచుల నుండి నిత్యం వందలాది లారీలు వీణవంక మండల కేంద్రం నుండి రూట్ మ్యాప్ లేకున్నా వీణవంక నుండి హైదరాబాద్, సిద్ధిపేట, వరంగల్ ప్రాంతాలకు తరలిపోతుండడంతో రోడ్లు ధ్వంసంతో పాటు దుమ్ము, దూలీతో ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు హెచ్చరించిన శుక్రవారం ఇదే దారీ నుండి వెళ్తున్న లారీలను అడ్డుకుని ధర్నా, రాస్తారోకో కి దిగారు. దీంతో సమాచారం అందుకున్న ఎస్ఐ ఆసిఫ్ ధర్నా స్థలానికి చేరుకుని ఇసుక కాంట్రాక్టర్లతో దుమ్ము నివారణతో పాటు రోడ్లు మరమ్మత్తులపై మాట్లాడి గ్రామస్థులతో ధర్నా విరమింపజేశారు.

# ఈజీఎస్ పనులపై సోషల్ ఆడిట్‌కు రంగం సిద్ధం

**-- మండల కేంద్రానికి చేరుకోనున్న సోషల్ ఆడిట్ సిబ్బంది**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం కింద జరిగిన పనులకు సోషల్ ఆడిట్ జరగనుంది. త్వరలోనే సోషల్ ఆడిట్ సిబ్బంది మండల కేంద్రానికి చేరుకొనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. గ్రామాలలో గత సంవత్సరం నుండి జరిగిన అభివృద్ధి పనులకు సుమారు ఆరు నుండి ఏడు కోట్ల రూపాయల లెక్క తేలనుంది.

# హుజూరాబాద్ వార్త



# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:




జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైధ్యాధికారి డాక్టర్ కుడిసియ పర్యవేక్షణలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గురుకుల పాఠశాలలోని 300 మంది విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, కండ్ల కలక వ్యాధీ, సీజనల్ డిసిజెస్, డ్రై డే మీద అవగాహన విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఆరోగ్య వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ఫర్హాన్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, సూపర్‌వైజర్ స్వరూప, ఆరోగ్యశాఖ సిబ్బంది మణెమ్మ, రామకృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా ఆపాలని తహశీల్ధార్ కు ఫిర్యాదు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం రెండవ వార్డులో 87 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి పెన్షింగ్ బౌండరీ నిర్మాణం చేస్తున్నారని అట్టి నిర్మాణాన్ని ఆపాలని జమ్మికుంట మండల తహశీల్ధార్ రజని కి 2వ వార్డు కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి కి ఫిర్యాదు చేశారు. ధర్మారం గ్రామానికి చెందిన కటంగూరి శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి తన రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి అందులో తనకు అనుకూలంగా పెన్షింగ్ బౌండరీ నిర్మాణం చేస్తున్నాడని రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అక్రమ పెన్షింగ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

# నెల్లూరు దర్గాలో మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి అభిమాని

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిమాని మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన కొండ్ర రాంబాబు నెల్తూరు దర్గాలో మొక్కుకున్నారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ భారీ మెజార్టీతో గెలుపొందగా శనివారం నెల్లూరు దర్గాలో అమ్మజాన్, బాబాజాన్‌లకు చాదర్ సమర్పించి ఎమ్మెల్యే కవ్వంపల్లి, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మొక్కు చెల్లించుకున్నాడు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా సుపరిపాలన కొనసాగాలని వేడుకున్నట్లు రాంబాబు తెలిపారు. ఆయన వెంట తడకపెల్లి రాజ్‌కుమార్ ఉన్నారు.

# గనులపై కనబడుతున్న యువ కార్మికులే తాము సాధించిన ప్రధాన హక్కు

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి గనులపై కనబడుతున్న యువ కార్మికులే తాము సాధించిన ప్రధాన హక్కుని, జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాల హక్కును తిరిగి కారుణ్య నియమకాల పేరుతో అమలు చేయించామని, తద్వారా ఇప్పుడు సింగరేణిలో యువ శక్తి పెరిగి, యువ కార్మికులు కనిపిస్తున్నారని, అది టిబిజికెఎస్ ఘనత అని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గని ఆవరణలో ఫిట్ కార్యదర్శి మల్లికార్జున్ అధ్యక్షతన శుక్రవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు సాధించిన సంఘంగా గనులపైకి వచ్చి ఓట్లు అడిగే హక్కు టిబిజికెఎస్‌కు మాత్రమే ఉందని, మిగతా జాతీయ సంఘాలు, వేజ్‌బోర్డు సంఘాలు ఉన్నప్పటికీ కార్మికులకు ఎలాంటి న్యాయం చేయలేకపోయారని, కేవలం ఓట్ల కోసం ఇక్కడికి వచ్చి ఒక ప్రాంతీయ సంఘాన్ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా కోల్ ఇండియా కన్నా భిన్నంగా 16 అదనపు హక్కులతోపాటు 80కి పైగా హక్కులు సింగరేణిలో సాధించాని అన్నారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో మరోమారు టిబిజికెఎస్‌ను గుర్తింపు సంఘంగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, అనిల్ రెడ్డి, తోకల సమ్మయ్య, మామిడి తిరుపతి, బేతి చందయ్య, నరేష్, నరేందర్, సంపత్ రెడ్డి, ఖాసీం, ఆవుల రాములు, శిరిశెట్టి రాములు, సంతోష్, బాబురావు, రాజారాం, వెంకటేష్, మహేందర్, శ్రీను, ఒదెలు తదితరులున్నారు.

# సింగరేణి మనుగడ సాగించాలంటే ఐఎన్‌టియుసిని గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి మనుగడ సాగించాలన్న, కార్మిక హక్కులు పరిరక్షింపబడాలన్న, నూతన హక్కులు సాధించబడాలన్న ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో గడియారంపై గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని యూనియన్ నాయకులు అక్బర్ అలీ కోరారు. సింగరేణి ఆర్జీ2 పరిధిలోని వకీలుపల్లి గనిలో శుక్రవారం ఆర్జీ 2యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోఐసం ఐఎన్‌టియుసి నిరంతరం పోరాడుతుందని, బంగారు బాతులాంటి సింగరేణిని టిబిజికెఎస్ నాయకులు దోచుకున్నారని అన్నారు. ఈసారి ఐఎన్‌టియుసిని సంఘాన్ని గుర్తింపు సంఘంగా గెలిపిస్తే ఆరు గ్యారెంటీలే కాకుండా కార్మికులకు ఎన్నో హక్కులను సాధిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, రవీందర్, అక్రం, ఎట్టం క్రిష్ణ, మార్కండేయ, దశరథం గౌడ్, విజయ్, ఉమేష్, గుడాల అంజయ్య, జగదీష్, లక్కం నగేష్, బానోతు జాన్ కుమార్, అబిడి రాజిరెడ్డి, క్రాంతి, శ్రీనివాస్ తదితరులున్నారు.



# లాభాల బోనస్, వాటా, పెన్షన్ సాధించిన సంఘం ఎఐటియుసిని గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో కార్మికులకు లాభాల బోనస్, లాభాల వాటా, పెన్షన్ సాధించిన సంఘంగా ఎఐటియుసిని గెలిపించాలని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కె.సారయ్య కార్మికులను కోరారు. సింగరేణి ఓసిపి 3 కృషి భవన్‌లో శుక్రవారం బ్రాంచి కార్యదర్శి జిగురు రవందర్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం నిజాం కాలంలో పుట్టిన ఎఐటియుసి 82 సంవత్సరాలుగా సింగరేణి ఎన్నో అగ్రిమెంట్‌ల ద్వారా ఎన్నో హక్కులు సాధించామని, ఏ హక్కులు సాధించని సంఘాలు ఈ రోజు అన్ని చెస్తామపి చెబుతున్నాయని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కార్మిక వర్గం అంతా కూడా నక్షత్రం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, రజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, రవికుమార్, వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, సంపత్, కనకయ్య, కుమారస్వామి, రాంకుమార్ తదితరులున్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కార్పొరేటర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రామగుండం 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించారు. శ్రీధర్‌బాబు ఐటి శాఖ మంత్రిగా పదవీ రావడం ఈ ప్రాంత నిరుద్యోగ యువకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాల్లో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సదర్భంగా మంత్రిని కార్పొరేటర్ కోరారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోగుల వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హరిహర నాయక్ ఉన్నారు.

# రామగుండంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపినందుకు అభినందనలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నిలు జరిగేలా కృషి చేసినందుకు అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీని రామగుండం జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని వారి ఛాంబర్‌లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ప్రధాన కార్యదర్శి గడప శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో ఇక్కడి గోదావరి సమీపంలోని చెత్త డంప్ యార్డును తొలగించాలని, గోదావరిఖని మెడికల్ కళాశాలలో అర్హులైన అభ్యర్థులకు వారధి విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా పారదర్శకంగా ఉద్యోగాల నియమాలు జరగాలని, ఉద్యోగాల నియామకాలు రోస్టర్ పద్ధతి ప్రకారం, మెరిట్ అండ్ పేపర్ నోటిఫికేషన్ ద్వారా డిస్ట్రిక్ కమిటీ ఎంపిక చేయాలని వారు అదనపు కలెక్టర్‌ను కోరారు. వీటికి అదనపు కలెక్టర్ సానుకూలంగాస్పందించారని మద్దెల దినేష్ తెలిపారు.




# పెద్దపల్లి వార్త



# గాయత్రి విద్యానికేతన్‌లో పుస్తక ప్రదర్శన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో నవతెలంగాణ పబ్లిషర్స్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు అంతా మొబైల్స్‌ని అతిగా ఉపయోగిస్తూ తమ తమ విద్యా సామర్థ్యాలను కోల్పోతున్నారని అన ఆనరు. తమ ప్రవర్తన విధానం మారి విపరీత పోకడలకు కారణం అవుతుందని అన్నారు. కానీ పుస్తకాలను చదవడం వల్ల విద్యార్థులకు విషయ పరిజ్ఞానంతోపాటు జ్ఞాపక శక్తి కూడా పెరిగి ఒక బాధ్యతాయుత పౌరునిగా రూపొందే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించాలనే ఆలోచన చేసిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని, నవ తెలంగాణ పబ్లిషర్స్ బాధ్యుతలను అభినందించారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, నవతెలంగాణ బుక్ హౌస్ జిల్లా ఇన్‌ఛార్జి పురుషోత్తం, సతీష్, జిల్లా ఇన్‌చార్జి అడ్వటైజ్‌మెంట్ ఎం.శోభన్, సిబ్బంది పి.విజయ్‌కుమార్, బి.ప్రవీణ్ కుమార్, హరి తదితరులున్నారు.

# రామగుండం ఎమ్మెల్యేకు ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలిస్తే గోదావరిఖని రాంనగర్ అయ్యప్ప టెంపుల్‌లో 10,016 కొబ్బరికాయలు కొడుతానని మొక్కుకున్నట్లు కాంగ్రెస్ నాయకుడు కట్కు ధనుంజయ్ తెలిపారు. మొక్కుకున్న విధంగానే రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మొక్కును తీర్చుకునేందుకు ఈ నెల 20న ఉదయం 10గంటలకు సుమూహుర్తం ఉందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ హాల్ వద్ద రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి, పూలబొకే అందజేసి, ఈ కార్యక్రమాన్ని ఆహ్వానించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 8మందికి జైలు శిక్ష

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో శుక్రవారం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఈ తనిఖీల్లో 13 మంది మద్యం సేవించి పట్టుబడగా, వారిని కోర్టులో ప్రవేశ పెట్టారు. అతిగా మద్యం సేవించిన ఎనిమిది మందికి 2వేల రూపాయల జరిమానాతోపాటు జైలు శిక్ష విధించారు. మరో ఐదు మందికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదం ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి మద్యం తాగకుండా ప్రయాణాలు చేయడంతో గమ్యాన్ని చేరే అవకాశం ఉంటుందని అన్నారు.

## సింగిల్ విండోలో పాలక వర్గ సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘంలో సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి అద్యక్షతన పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవానకాలం సీజన్‌లో సొసైటి పరిధిలోని 8 గ్రామాలలో 89వేల క్వింటాళ్ల వరిధాన్యం సేకరించినట్లు తెలిపారు. సహకరించిన పాలకవర్గ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాలకవర్గ సమావేశంలో సంఘ అవరణలో కొత్తగాగోదాం నిర్మాణం చేయుటకు, రుక్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమి సేకరించి కొత్తగా గోదాం నిర్మాణం చేయుటకు తీర్మాణం చేశారు. సంఘంలో రైతులకు కొత్తగా పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, గుర్రం సునంద, నాంపెల్లి మల్లయ్య, మంగళారపు మల్లారెడ్డి, లంబు రాజిరెడ్డి, సత్తు నర్సయ్య, బండారి కొమురయ్య, దుర్గం పద్మ, రెవెల్లి బాలయ్య, కోస్నా తిరుపతిరెడ్డి, ముఖ్య కార్యనిర్వహాణాదికారి కల్లెం తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం జయప్రద మల్లారెడ్డి దంపతులు 10116/- రూపాయలను అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటి చైర్మెన్ బొడిగే వెంకటేష్‌గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, సభ్యులు ఉసికే రాజశేఖర్ రెడ్డి, ఎన్నం మునిందర్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, బత్తిని ప్రశాంత్, తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 16, 17వ తేదీల్లో హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్శిటీ షూటింగ్ రేంజ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్‌పోటీలకు పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు ఎన్.అక్షిత్, ఈ.కౌశిక్ 14, 17 సంవత్సరాల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసిన స్టేట్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్

ప్రభాతవార్త- సుబేదారి:

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఎటక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:



ఈనెల 8 నుండి 10 వరకు మంచిర్యాల జిల్లా బీమారంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన బాల బాలికల రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలలో గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ విద్యార్థి జి సుశాంత్ అత్యంత ప్రతిభ కనబర్చి ఈనెల 16 నుండి 19 వరకు డిల్లీలో జరిగే జాతీయ స్థాయి ఎస్‌జిఎఫ్ 14 భాగా జట్టుకు ఎంపికైనట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు , ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గోన్నారు.

## శ్రీహరిహర పుత్ర అయ్యప్ప మహాపడి పూజ కరపత్రం ఆవిష్కరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ నెల 27న నిర్వహించే మహాపడి పూజకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం శాంతి స్వరూపులు శ్రీశ్రీశ్రీ రాజు గురుస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. గూడూరుకు చెందిన చీటి జితేందర్ గురుస్వామి తన 18వ మాలాధారణ పురస్కరించుకొని ఆలయంలో నిర్వహిస్తున్న మహా మండల పడి పూజ కార్యక్రమానికి మండలంలోని అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాజు గురుస్వామి కోరారు. కనుల పండుగగా జరిగే అయ్యప్ప మహా పూడి పూజ కార్యక్రమానికి మండల ప్రజలు, వివిధ జిల్లాల నుంచి అయ్యప్ప స్వాములు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జనగామ శరత్ రావు, జితేందర్ రావు, అక్కపాక శ్రీనివాస్, రవీందర్ గౌడ్, యాదగిరి గౌడ్, నాగరాజు, రాజేశం, ఎల్లం అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిదే విజయం

**- వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్**

చందుర్తి, ప్రభాతవార్త.

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని బిజెపి పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ భారతీయ జనతా పార్టీదేనని అన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి గెలుపొంది ప్రధాని నరేంద్రమోడీ కావడం ఖాయమని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సాధారణమని, గెలిచిన, ఓడిన నిరంతరం ప్రజలతో మమేకమై ఉంటామని అన్నారు. ప్రతీ కార్యకర్త కష్ట సుఖాల్లో పాల్పంచుకుంటామని అన్నారు. ఈ సమావేశాల్లో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్, చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## జ్ఞాన సరస్వతి ఆలయంలో గోమాత సేవలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శుక్రవారం నుండి గోమాత సేవలు భక్తులకు అందు బాటులో ఉంటాయని ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్ స్వామి శ్రీబాష్యం నవ్య కుమార్‌లు తెలిపారు. గోమాత సేవ చేసినవారికి, దర్శించుకున్నవారికి ఎంతో పుణ్యం కలుగుతుందని అమ్మవారి కరుణ కాటక్షలు వారికి అ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం ప్రధాన ఆలయంగా నిర్మించామని ఉప ఆలయాలుగా లక్ష్మి, లలితాదేవి ఆలయాలను నిర్మించామని తెలిపారు. ఆలయ ప్రాంగాణంలోనే విఘ్నేశ్వరుని మండపం, పంచముఖ ఆంజనేయస్వామి మండపం నిర్మించామని ఆలయం బయట మానస దేవి ప్రతిష్ట చేయడం జరిగిందని తెలిపారు. అమ్మవారిని దర్శించుకుని గోమాత దర్శనం సేవలు చేసుకున్నవారికి అమ్మవారి కరుణ కాటక్షాలు భక్తులకు కలుగుతాయని తెలిపారు. ఈ సేవలను భక్తులు వినియోగించుకోవాలని కోరారు.

## జన ఆరోగ్య సమితి ప్రత్యేక సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని కమ్యూనీటి హెల్త్ సెంటర్ ఆద్వర్యంలో జన ఆరోగ్య సమితి ప్రత్యేక సమావేశం ఎంపిపి చిలుక రవీందర్ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాల నిర్వహణ పరిసరాల పరిశుభ్రత సరిగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం వైద్యశాలలో ఒక రెసిడెంట్ డాక్టర్ గైనకాలజిస్టు సహాయకులు అవసరం ఉందని వెంటనే నియమించాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, వైద్యధికారి డా. నాగేష్, సిహెచ్ఒ ప్రసాద్, ఐకెపి ఎపిఎం నర్మద, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, మండల గ్రామైఖ్య సంఘ అద్యక్షురాలు సౌమ్య, పలువురు వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## వివాహానికి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన మొగిలిపేట శంకర్ కూతురి వివాహానికి మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్‌లు ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వారు కడుపేదరికంతో ఉండడంతో వారికి ఆర్థిక చేయూతను అందించారు. మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరించాలని తెలిపారు.



# నేటి తరానికి వల్లభాయ్ పటేల్ జీవితం స్ఫూర్తిదాయకం

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 15:**



నేటి తరానికి స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం స్ఫూర్తిదాయకమని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పల్‌రెడ్డి నిర్మల అన్నారు. శుక్రవారం పాఠశాలలో వల్లభాయ్ పటేల్ 73వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం, స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం చేసేందుకు కృషి చేసిన గొప్ప ఆదర్శ నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్ము రామకృష్ణ, వడ్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషిః మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 15:**



కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియాలోని తన కార్యాలయంలో పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన బానావత్ సాగర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వల్ల మంజూరైన 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా పెద్దవూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు 1,48,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూడా అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవినాయక్, మార్కెట్ డైరెక్టర్ పొదిల శ్రీనివాస్, చెన్ను వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవరంకు తరలివెళ్లిన మహిళలు

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 15:**

నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలిస్తే ఎర్రవరం వస్తామని హాలియా మున్సిపాలిటీ అనుముల గ్రామం 9వ వార్డు మహిళలు మొక్కుకున్నారు. ఈసందర్భంగా జైవీర్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలవడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మజ్జిగపు అశోక్‌రెడ్డి, డీలర్ తక్కెళ్లపల్లి సైదులు అధ్వర్యంలో ఎర్రవరం బాల ఉగ్రనర్సింహ దేవాలయానికి మొక్కుబడి తీర్చుకోవడానికి 30 మంది 9వ వార్డు ఎస్సీ మహిళలు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో వార్డు మహిళలు డీలర్ సైదులు, యడవల్లి రంజిత్, గంపల సత్యనారి, సింగారపు నగేష్, పోలే మధుసూదన్, సింగారపు కోటేష్, శ్రీనయ్య, తక్కెళ్లపల్లి సైదులు, పోలే లింగయ్య, నరేష్, పిల్లి మహేష్, రాంబాబు, పాపయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాసులు మరణం పట్ల మున్సిపల్ చైర్మన్ రాజు దిగ్ర్బాంతి

**చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన పాశం శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు దిగ్ర్బాం తిని వ్యక్తం చేశారు. శుక్రవారం మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రభుత్వ పరంగా మృ తుని కుటుంబాన్ని ఆదుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు తదితరులున్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వివాహాలు చేసిన ఆడ బిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణ పథకం కింద మంజూరు చేసిన చెక్కులను శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ సందీప్, ఎఆర్‌లు బాణాల రాంరెడ్డి, సుధాకర్‌రావు, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీ, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సుల్తాన్ రాజు, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు, దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలకృష్ణ తదితరులున్నారు.

# డి.నాగారంలో 'దివీస్' స్కూల్ బ్యాగుల పంపిణీ

**చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం డి.నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో రూ. 92 వేలతో సమకూర్చిన స్కూల్ బ్యాగులు, షూజ్‌లను శుక్రవారం పాఠశాలలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో సర్పంచు కల్లెం శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని, దీన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# ఆలేరు ఎమ్మెల్యేను కలిసిన బిసి సంక్షేమ సంఘం నాయకులు

**సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 15 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీళ్ల జంగయ్య, కురుమ యువ చైతన్య సమితి మండల కార్యదర్శి కోడూరు అశోక్, కోడూరు బీరయ్య తదితరులున్నారు.

# సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**



సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైంను అరికట్టడం కోసం, మహిళలకు రక్షణ కల్పించాలన్న లక్ష్యంతోనే పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ కోరారు. లక్కారంలోని మోడల్ స్కూల్‌లో షీ టీం, మహిళల రక్షణ, 100, సైబర్ క్రైం తదితర అంశాలపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులకు ఓటిపి తదితర వ్యక్తిగత బ్యాంకుల వివరాలను తెలియపర్చారాదన్నారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100కు ఫోన్ చేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప, షీ టీం ప్రతినిధులు తదితరులున్నారు.

# సామూహిక అక్షరాభ్యాస, అన్నప్రాశన కార్యక్రమాలు

**మర్రిగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నామాపురం, కొట్టాల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, హ్యాండ్ వాష్ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అక్షరాలు దిద్దించి అన్నప్రాసన చేశారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు సౌజన్య, మంగమ్మ, రజిత, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడు పొట్టి శ్రీరాములు

**మునగాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** తెలుగు వారి కోసం పోరాడిన మహనుభావుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడు పొట్టి శ్రీరాములు అని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని శుక్రవారం స్థానిక రచ్చబండ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ఆమరణ నిరాహార దీక్ష, వారి త్యాగం మరువులేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాపర్తి మణికంఠకుమార్, చక్కా కిషోర్, ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, కందిబండ మంగేష్, గన్నవరపు వెంకన్న, బోనాల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు వెళ్లని పిల్లల గుర్తింపు

నాగారం 15 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి, పస్తాల గ్రామాల్లో పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించేందుకు క్లస్టర్ సిఆర్‌పిలు శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించడంతో పాటు పాఠశాలలకు వెళ్లని వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించడానికి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బడి బయట పిల్లలను, మధ్యలో బడి మానేసిన పిల్లలు, నెల రోజులకు పైగా తరగతులకు హాజరు కాక పోయినా పిల్లల వివరాలను తెలుసుకొని ప్రబంద్ పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు హరిప్రసాద్, స్వామిగౌడ్, ఆయా గ్రామాల ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి సన్మానం

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం హుజూర్‌నగర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషా మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, తిరిగి మంత్రిగా నియమించబడటం, మీరు ఎమ్మెల్యేగా కోదాడనుంచి గెలుపొందడం వల్ల కోదాడ-హు జూర్‌నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. హుజూర్‌నగర్ ప్రధాన రహదారి అభివృద్ధి పనులతోపాటు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నీ జరిగేలా ప్రయత్నించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ఎ.అబ్దుల్ మజీద్, సమ్మెట సుబ్బరాజు, పాశం రామరాజు, జంజిరాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ వాయిదా

మఠంపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త

శనివారం ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీపై ఓపెన్‌ఫోరం నిర్వహించాల్సి ఉండగా డిఆర్‌డివో ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగిందని ఎంపిడివో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిసె ్టంట్లు, పలు శాఖల అధికారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని 14వ విడత సామాజిక తనిఖీ ఓపె న్ ఫోరంపై తదుపరి తేదీని త్వరలోనే ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

## బేగంపేటలో బీర్ల ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



ఇటీవల రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో పులి వీరాంజి అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆలేరు శాసనసభ్యురాలు బీర్ల ఐలయ్య మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బేగంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంట గోపాల్, కాసుల భాను, జెల్లా భాస్కర్, పులి సత్తయ్య, హేమా ప్రతాప్, గుర్రం రాములు కుటుంబాన్ని పరామర్శించారు.

## నూతన పోలింగ్ కేంద్రాలపై అఖిలపక్ష సమావేశం

త్రిపురారం,15డిసెంబర్,ప్రభాతవార్త:

త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని ఏర్పాటు చేయనున్న నూతన పోలింగ్ కేంద్రాలలో మార్పు చేర్పులపై శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం ఉన్న 48 పోలింగ్ కేంద్రాలలో 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలతోపాటు 15వందలకు ఓటర్లుపైగా ఉన్న పోలింగ్ కేంద్రాలలోఉన్న మార్పుతోపాటు రూప్లాతండా, అల్వాల్‌పాడు, మునగబాయి గూడెం, బుడ్డి తండా, తదితర ఆవాసాలలో అవసరం ఉన్న చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు ప్రతిపాదనలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో అలివేలు మంగమ్మ, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఎంఆర్‌ఐ గుండెబోయిన సైదులు, ఏఆర్‌ఐ ఝాన్సీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

పెన్‌పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో కరెంట్ షాక్ గురై ఇటీవల మృతి చెందిన మామిడి కృష్ణయ్య కుటుంబానికి గురువారం రాత్రి మృతుని చిన్ననాటి, పదవ తరగతి స్నేహితుల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని పరామర్శించి బార్య పిల్లలకు మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణయ్య లేని లోటు కుటుంబానికి తీరనిలోటు అన్నారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి దుర్గారావు, వీరమల్ల సైదులు, పిన్నని ప్రవీణ్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రణపంగా మదు, మేకల సైదులు, నగేష్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముస్లిం సోదరులు సంబురాలు

ఆలేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్‌గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నిక కావడంతో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ ఆద్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజున జామ మసీద్ ఆవరణంలో ముస్లిం సోదరులకు సీట్లు పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్, ఎండి బాబా, ఎండీ గౌస్, ఎండీ రఫీ, ఎండి మహమ్మద్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ రాజ్యాధికార సాధన సమితి జిల్లా అధ్యక్షునిగా ఉప్పల నాగమల్లు యాదవ్



తుంగతుర్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఉప్పుల నాగమల్లుయాదవ్‌ను రాజ్యాధికార సాధన సమితి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ శుక్రవారం ఆసంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జునయాదవ్ చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్క యాదవ సోదరులు కలిసికట్టుగా ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉప్పుల నాగమల్లు మట్లాడుతూ జిల్లాలో సంఘం బలోపేతం కోసం యాదవుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బడుగుల నాగార్జునయాదవ్‌తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులకు యాదవ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన మహేష్‌యాదవ్, ఉప్పుల రంగయ్య, ఉప్పుల లింగయ్య, సోమయ్య, బోయిన గణేష్, గుండాల సందీప్ జటంగి మదు తదితరులు పాల్గొన్నారు.

## గౌరమ్మ మృతి పట్ల సంతాపం

పెన్‌పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుందరి రామారావు తల్లి గౌరమ్మ ఇటీవల మృతి చెందగా పెద్దకర్మకు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్తినేని శ్రీనివాస్, నకరికంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాది మార్గాలను ఎంచుకోవాలి

ఆలేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త:



యువత ఉపాది మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ షిరిడి సాయి వాటర్ ప్యూరిఫైడ్ ఎంటర్‌ప్రైజెస్ యజమానిలు పెరపు సిద్దులు, గుజ్జ రాజేశ్వర్, దుకాణంను ముఖ్ యఅతిథిగా హాజరై ప్రాం ంభోత్స వం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అద్యక్షులు పెరపు రాములు, జెట్టా సిద్దులు, కుళ్ల సిద్దులు, వట్టిపల్లి లక్ష్మణ్, కుల్ల నర్సి ంహులు, తుంగ కుమార్, పెరపు కృష్ణ, హనీఫ్, పోరాళ్ల సతీస్, మదుసుదన్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# విలీనం వద్దు గ్రామ పంచాయతీయే ముద్దు

## అయ్యోరుపల్లి గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్‌లో విలీనం చేసిన అయ్యోరుపల్లి గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామంలో ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చారు. విలీనం వద్దు గ్రామ పంచాయతీ ముద్దు అనే నినాదంతో నిరసనలు చేసేందుకు సిద్ధమయ్యారు. 2018 ఎన్నికలకు ముందు అయ్యోరుపల్లి గ్రామాన్ని మున్సిపల్‌లో విలీనం చేసినప్పటి నుంచి అభివృద్ధికి నోచుకోలేదని ఆగ్రహంగా ఉన్నారు. విలీనం మాట అటు ఉంచితే సౌకర్యాల లేమి ఎక్కువగా ఉందని అంటున్నారు. విలీన గ్రామాలలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్న వంద నుంచి 300 రూపాయల వరకు ఫీజు ఉండేదని, మున్సిపల్‌లో విలీనంతో వెయ్యి నుంచి 10వేల రూపాయల వరకు ఫీజులు చెల్లించే పరిస్థితి ఉందని అన్నారు. మున్సిపల్‌లో సిబ్బంది ఎక్కువగా లేకపోవడంతో విలీన గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేస్తుందని చెబుతున్నారు. మున్సిపాలిటీలో విలీనం చేస్తే అభివృద్ధి జరుగుతుందని ఆశించిన గ్రామస్థులకు అభివృద్ధి మాటేమో గానీ సమస్యలు మరింత తీవ్రమయ్యాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున ఆనరు. గత ప్రభుత్వాల



పొరపాట్ల వల్ల గ్రామం విలీనం అయిందని మండిపడుతున్నారు. రెండు, మూడు నెలల్లో సాధారణ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఆలోగా అయ్యోరుపల్లి గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం సాయంత్రం గ్రామంలో ప్రజలందరూ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తీర్మాణం చేసుకున్నారు. గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేసే వరకు విశ్రమించేది లేదని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తపాలా శాఖలోని గ్రామీణ డాక్ సేవక్‌ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా నాల్గవ రోజు శుక్రవారం జగిత్యాల హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు వివిధ గ్రామాల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు.7వ వేతన సవరణ సంఘం ఇచ్చిన నివేదికలో ఉన్న డిమాండ్‌లు అన్ని అమలు చేయాలని కోరారు.ఉద్యోగులకు 8 గంటల పని భారం కల్పించి సివిల్ స్టేట్స్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.12,24,36 సర్వీస్ ఉన్న ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కమలేశ్ చంద్ర కమిటీ సూచించిన అంశాలు అన్ని యదా విధిగా అమలు చేయాలని కోరారు.కమిటీ నివేదిక ఇచ్చి 7 సంవత్సరాలు గడిచినప్పటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు.దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని,న్యాయమైన డిమాండ్ల సాధించే వరకు సమ్మె విరమించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల



నాయకులు కాలగిరి శ్రీనివాస్‌రెడ్డి,రమపతిరావు,చెంగలి గంగాధర్,రాజేంధర్,జ్ఞానేశ్వర్,చాంద్,లక్ష్మారెడ్డి,లక్ష్మణ్,రాజశేఖర్,గణేష్,రాజేశం,కొండయ్య,మాణిక్యం,ప్రసాద్,జహురుద్దీన్,రౌత్ నర్సయ్య,బొజ్జ నర్సయ్య,ధర్మపురి రమేష్,చిక్రమ్ భీమ్‌రావు,100 మందికి పైగా గ్రామీణ తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యం పెరిగి సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు.

## -ఐఎన్‌టీయూసి,ఆర్‌జి ఏరియా జనరల్ సెక్రెటరి లక్ష్మీపతి,అక్రమ్

రామగిరి-ప్రభాతవార్త

సింగరేణి కార్మికులు పడుతున్న ఇబ్బందులు గతంలో అనేకం ఉన్నాయని,టీబీజీకేఎస్ యూనియన్ అసమర్థతతో రాజకీయ జోక్యం పెరిగి సింగరేణి సంస్థకు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా,ఈ ప్రాంతాన్ని అంతా నిర్వీర్యం చేసినారని ఐఎన్‌టీయూసి,ఆర్‌జి జనరల్ సెక్రెటరి లక్ష్మీపతి గౌడ్,అక్రమ్ అన్నారు.ఐఎన్‌టీయూసి,ఆర్‌జి-3 ఉపాధ్యక్షులు కోట రవిందర్ రెడ్డి ఆద్వర్యంలో ఓసీపీటూ లో ఏర్పాటు చేసిన ఎస్‌సిఎంఎల్‌యూ,ఐఎన్‌టీయూసీ గేట్ మీటింగ్‌లో పాల్గొని వారు మాట్లాడారు.కోట రవిందర్ రెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసి యూనియన్ కూడా గతంలో అనేకమైన తప్పుడు ఒప్పందాల మీద సంతకం చేసిందని అన్నారు.ఆ యూనియన్ కు మాకు ఏలాంటి పొత్తు లేదని తెలియజేశారు.గతంలో వాళ్లతోని పొత్తు పెట్టుకున్నందుకు గెలిచిన భూపాలపల్లి,మందమర్రి ఏరియాలో ఒక్కరికి కూడా పిట్ కమిటీలో గాని మైన్ కమిటిలో గాని జీఎం కమిటిలో గాని స్ధానం ఇవ్వకపోగా దురుద్దేశంతో ఐఎన్‌టీయూసీ ని ఇబ్బంది పెట్టిన విషయాన్ని వివరించారు.ఏఐటీయూసి వాళ్లు దురుద్దేశంతో ఐఎన్‌టీయూసీ తో పొత్తు ఉంటుందని తప్పుడు సమాచారం ఇస్తున్నారు,కాబట్టి కార్మికులు గమనించాలని కోరారు.ఐఎన్‌టీయూసీ గెలిచిన తర్వాత చేయబోయే పనుల గురించి వివరించారు.అందులో ఆరు గ్యారెంటీలను కార్మికులకు వివరించారు.అనంతరం ఐఎన్‌టీయూసీ మీద నమ్మకంతో అభిమానంతో 40 మంది కార్మికులు తమ యూనియన్ లో చేరడానికి ముందుకు రావడంతో వారికి లక్ష్మీపతి కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.

# ప్రయాణ ప్రాంగణంలో మహిళ ప్రయాణికుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడంతో దైవ దర్శనం కోసం వస్తున్న మహిళల సంఖ్య పెరగడంతో శుక్రవారం ధర్మపురి ప్రయాణ ప్రాంగణంలో మహిళల రద్దీ కనిపించింది.ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి మహిళలు క్షేత్రానికి తరలివస్తున్నారు.క్షేత్రం నుండి తిరిగి వెళ్లేందుకు వందలాది మంది మహిళలు బస్టాండ్‌కు చేరుకున్నారు.బస్సులన్నీ మహిళలతో నిండిపోయాయి.

# కాంగ్రేస్ లో చేరడానికి తరలి వెళ్ళిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు.

మంథని-ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబును కలుసుకున్నట్లు సమాచారం.బీఆర్ఎస్ పార్టీ నుండి తాము కాంగ్రేస్ పార్టీలో చేరుతామని అవసరమైతే మున్సిపల్ ఫైర్మన్ పైన అవిశ్వాస తీర్మానం కూడా పెడతామని వారు శ్రీధర్‌బాబుకు తెలిపినట్లు తెలిసింది.మంథని నుండి వెళ్ళిన కౌన్సిలర్లలో ఒకరిని మాత్రం కాంగ్రేస్ నాయకులు చేర్చుకోవడానికి సుముకత చూపటం లేదు.తాము కాంగ్రేస్ పార్టీలో చేరి తమ పరిదిలో అభివృద్ధి పనులు చేసుకుంటామని ప్రస్తుతం తమకు ఏ పనులు కాలేదని వారు మంత్రి ముందు వాపోయినట్లు తెలిసింది.కాగా ఈ విషయం మంథని పట్టణంలో చరన్చనీయంశం అయింది.

# మంథని వార్త

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపిటిసి రాము

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరనేని రాము బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన రాముకు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాము తెలిపారు.

# మంథని మున్సిపల్ కమీషనర్‌గా బాలకృష్ణ

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ కమీషనర్‌గా బాలకృష్ణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథనిలో ప్రస్తుతం మున్సిపల్ కమీషనర్‌గా ఉన్న సతీష్‌ను బదిలీ చేస్తూ ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లా మెప్మా పిడి కార్యాలయంలో అడ్మినిస్ట్రేట్ అధికారిగా పనిచేస్తున్న బాలకృష్ణను నియమించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం మారిన వారం రోజుల్లోనే మంథని మున్సిపల్ కమీషనర్ బదిలీ కావటం చర్చనీయాంశమైంది.

# యేసు క్రీస్తు బోధనలు ఆచరించదగినవి

మంథని రూరల్ - ప్రబాతవార్త



యేసుక్రీస్తు భోదనలు అందరు ఆచరించదగినవని బిట్టుపల్లి సర్పంచ్ పోగుల సదానందం అన్నారు. శుక్రవారం సియోను ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో బిట్టుపల్లి, దర్మారం గ్రామాల్లో కార్యల్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా క్రీస్తు జననం ప్రాముఖ్యత గురించి తెలియ పరుస్తూ కేక్ కట్ చేసిస్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు ఆజ్మీరా దయారాజ్, పెంద్రు ప్రసన్న కుమార్, గద్దల రాజేష్, మంథని మార్క్, సంఘం పెద్దలు అంకి కుమార్,ఎంకె జోసెఫ్, మంథని ప్రసాద్, అందె రమేష్, మంథని సదానందం, వెంకటేష్, కొయ్యల కృష్ణస్వామి, హన్మంతు, రాజేష్, డాని తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలి


**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** మాతృ మరణాలు సంభావించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృమరణాలపై వైద్యాధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మాతృ మరణములు జరగకుండా ఉండుటకు ప్రతి గర్భవతి యొక్క రికార్డు ఎంసీపీ కార్డులో పూర్తి చేసి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, బర్త్ ప్లానింగ్ ఎక్కడ చేయాలో తగు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, అట్టి గర్భవతితో ఆశా వర్కర్ గాని, ఏఎన్ఎంలు గాని వెంట ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని రెఫరల్ సెంటర్‌లో గానీ దగ్గర ఉండి పరీక్షలు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. హై రిస్క్ కేసులను గుర్తించి తప్పకుండా వైద్యాధికారులచే సంబంధిత క్లినిక్‌లో స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇక ముందు మాతృ మరణాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వైద్యాధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రెఫరల్ అయినటువంటి గర్భవతి కేసులకి తక్షణ వైద్య సదుపాయాలను పూరి ్తస్థాయిలో జరగడానికి అను కూలంగా ఉండేందుకు మాతా శిశు సంరక్షణ కేంద్రం కరీంనగర్‌లో ఒక సమన్వయ అధికారిని నియామకం చేయాల్సిందిగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ జువేరియా, అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జువేరియా, డాక్టర్ చందు, జిల్లా ఇమ్యూనియేషన్ అధికారి డాక్టర్ సాజిద, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, డెమో రంగారెడ్డి, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్‌గా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీను



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్‌గా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను నియమిస్తూ శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడ శాసన సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆది శ్రీనివాస గెలుపొందారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న ఆది చురుకైన వ్యక్తిగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనను పార్టీ గుర్తించి కేబినేట్ హోదా కల్పించింది. ఎమ్మెల్యేగా తొలిసారి గెలిచిన వెనువెంటనే చీఫ్ విప్‌గా నియామకం కావడంతో నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు బాణ సంచాలు పేల్చి పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. తనపై నమ్మకంతో ప్రభుత్వ విప్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల్లో ఓడినప్పటికీ ప్రజల పక్షాన ఉంటాం

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఓడిపోయినప్పటికీ ఎల్లవేళలా ప్రజల పక్షాన ఉంటామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఎన్నికల ఫలితాల అనంతరం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బారాసా కృతజ్ఞత సభలో కొప్పుల ఈశ్వర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం బారాస నాయకులు,కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని,దురదృష్టవశాత్తు ఓడిపోవడం జరిగిందని,గెలిచినప్పుడు పొంగడం,ఓడినప్పుడు కుంగడం అనేది ఉండదని అన్నారు.ఎన్నికల ఫలితాలను సమీక్షించుకుని రానున్న ఎంపి ఎన్నికల కోసం సిద్ధమవుతామని పేర్కొన్నారు.కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టారని,ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు.తెలంగాణ ప్రజలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పాలన గురించి తెలుసుకుంటారని,ఎన్నికల్లో గెలవడం కోసం సాధ్యం కానీ హామీలు ఇచ్చారని,కొంతకాలంలోనే తెలంగాణ ప్రజలు తాము మోసపోయినట్లు తెలుసుకుంటారని అన్నారు. బారాసనాయకులు, కార్యకర్తలు ఓటమిని మర్చిపోయి భవిష్యత్ కార్యాచరణ గురించి ప్రణాళికలు



ఏర్పరచుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల వెంట ఉండి పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ఎంపిపి చిట్టిబాబు,ధర్మపురి బుగ్గారం జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ,రాజేంధర్,వివిధ మండలాలకు చెందిన బారాస పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చూడాలి





**- నేటి నుంచి వచ్చే జనవరి 26 వరకు వాహనాల ద్వారా ప్రచారం**

**- కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, ఇంచార్జి అజయ్ గుప్తా**

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చూడాలని కేంద్ర టెక్స్టైల్ మంత్రితిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ బారత్ సంకల్ప యాత్ర జిల్లా ఇంచార్జి అజయ్ గుప్తా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 16 నుంచి జనవరి 26 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేపట్టనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ సంబందిత ప్రభుత్వ శాఖల అధికారులతో కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ గుప్తా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం, పథకాలు అర్హులకు అందేలా తెలియజేయడానికి రూపొందించిన కార్యక్రమమే వికసిత్ బారత్ సంకల్ప యాత్రన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడం వలన లబ్ధి చేకూరడం లేదని ప్రభుత్వం దృష్టికి రావడంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరించడం కోసమే ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి కొన్ని సూచనలు, సలహాలు సేకరించడం ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకోవాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో టెక్స్టైల్, వ్యవసాయ ప్రాదాన్యత కలిగిన జిల్లాగా గుర్తింపు ఉన్నందున ఈ రంగాలలో స్టార్టప్ కంపనీల స్థాపనకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండ మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంబించిందన్నారు. ఈ లక్ష్య సాదనకు కృషి చేయాలని, రెండో దపా పర్యటనలో క్షేత్ర స్థాయిలో విక్‌సిత్ బారత్ సంకల్ప యాత్ర కార్యకలాపాలు, పథకాల అమలును పరిశీలిస్తానని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బాగంగా సంక్షేమ పథకాల ప్రచార వాహనాలను జిల్లాలోని గ్రామ గ్రామాన, పట్టణాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి తెలియజేసేలా సుమారు 40 రోజుల పాటు ప్రచార వాహనాలు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా షెడ్యూల్ రూపొందించామని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, డిఆర్‌డిఓ నక్క శ్రీనివాస్, ఐడిఎం మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : బుగ్గారం, గొల్లపల్లి
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364